లక్ష్మీకాంతరావు, యాతగిరి

న్యూజీలండు

పెద్దాపురము, 1918

Record no. 769

Lakṣmīkāntarāvu, Yātagiri

Nyūjīlaṇḍu

Peddāpuramu, 1918

Record no. 769

లక్ష్మీకాంతరావు, యాతగిరి.
న్యూజీలండు : విదేశీ చరిత్ర కథలు / గ్రంథకర్త యాతగిరి లక్ష్మీకాంతరావు.-
పెద్దాపురము : జగపతి ముద్రణాలయము, 1918 -
v. <1 > ;16 cm.
Record no. 769

Lakṣmīkāntarāvu, Yātagiri.
Nyūjīlaṇḍu : vidēśī caritra kathalu / granthakarta Yātagiri Lakṣmīkāntarāvu.- Peddāpuramu : Jagapati Mudraṇālayamu, 1918 -
v. <1 > ;16 cm.
Record no. 769

నీలి దీవాంతాలు

HISTORICAL STORIES OF FOREIGN

COUNTRIES No. (I)

NEWZEALAND.

(Part I)

By

Y. T. Kantha Rao.

Printed and Published

by

The Propritor

Jagapathi Printing Works
And
A. S. Nikatanam.

Peddapuram.

ఆంధ్రసారస్వత ప్రచురములు 23.

వి. ఆర్. జగపతివర్మ,
సంపాదకుఁడు.

న్యూజీలండు.

(విదేశచరిత్రకథలు.)

మొదటిభాగము.

గ్రంథకర్త

యాతగిరి లక్ష్మీకాంతరావు

పెద్దాపురమునందలి
శ్రీజగత్పతి ముద్రశాలయమున ముద్రించి
ప్రకటింపఁబడినది.

 1918 వెల 0—12—0

పీఠిక.

పాశ్చాత్యదేశమునందలి ప్రజల పూర్వపునాగరికతను తెలుపుగ్రంథములు మన తెలుఁగుభాషలో మిక్కిలిఁ దక్కువగనున్నవి. ఆకొరతనుదీర్పవలెనను సంకల్పమున కథలరూపకముగ యీగ్రంథమును వ్రాసితిని. ఇందలికథాభాగము వివిధయాంగ్లేయగ్రంథములనుండి స్వీకరింపఁబడెను. అసమర్థుండనయ్యు ఉత్సాహముతో వ్రాసిన నాగ్రంథమును, ప్రారంభకవులను ప్రోత్సహించుటయే తమపరమావధిగఁ బెట్టుకొనిన శ్రీనికేతనాధిపతులు ప్రకటించి నాకు వందనీయులైరి. నేనీగ్రంథమును నామిత్రులును, భాషాభిమానులును, ఆధునిక క్షత్రియులలో సుప్రసిద్ధగ్రంథకర్తలును, చరిత్రకారులునునగు శ్రీ రాజావత్సవాయ రాయజగపతివర్మగారికి అంకితమీయవలెననికోరితిని. గ్రంథముపూర్తిగా నికతమున ద్వితీయభాగమున నాయభీష్టమును నెఱవేర్చుకొనగలను. ఇందుసంధులను కొంతవఱకు విడదీసి ఆధునికులగు జనసామాన్యమునకును బాలురకును సులభగ్రాహ్యముగనుండు శైలినివ్రాసితిని. ద్వితీయభాగము త్వరలో ప్రకటింపఁబడునటుల ఆంధ్రసోదరులు తోడ్పడఁగోరుచున్నాను.

గంధకర్త.

న్యూజీలండు.

(విదేశచరిత్రకథలు.)

ద్వీపములనఁగా నలుప్రక్కలను నీటిచేచుట్టుకొనఁబడియున్న భూభాగములు. అట్టిద్వీపములు భూగోళములో అంతటను వ్యాపించిఉన్నవి. వాటిలో ఆస్ట్రేలియాఖండము మిక్కిలి పెద్దదిగానున్నది. ఆ ఆస్ట్రేలియాఖండమునకుఆగ్నేయదిక్కుగా 1200 వందలమైళ్లదూరమున దక్షిణపసిఫిక్ మహాసముద్రము (South paific ocean) లో ఈన్యూజీలండుద్వీపములు NewZealand Islands) ఉన్నవి. ఆదీవులు భూభాగమునకు దక్షిణభాగమునఉండి ఉత్తరభూభాగములో ఉన్న బ్రిటిషుద్వీపముల (British Isles) కు సముముగాఎదురుగాఉన్నవి. అక్కడక్కడ వేరువేరుగా చిన్నచిన్నద్వీపములు చెదరిఉన్నవిగాని ముఖ్యమైనసముదాయముమూడుద్వీపములుగా సమకూర్పఁబడి అందులో

రెండుపెద్దవిగాను, ఒకటిమిక్కిలి చిన్నదిగానుఉన్నది. ఆద్వీపములకే న్యూజీలండు ద్వీపములుఅనిపేరు. ఉత్తరపుద్వీపములేక ఆక్లెండు (Aukland) 4,400 చదరపుమైళ్ల విస్తీర్ణముగలిగి మన హిందూదేశములో ఉన్న అయోధ్యకుగాని, లంకకుగాని ఒకటిన్నరపాలుఎక్కువ పరిమాణములోఉండెను. మధ్య ద్వీపములేక కేంటర్బరీ (Canterbwry) 5,500 మైళ్ల విస్తీర్ణముగలిగి, అయోధ్యకుగాని, లంకకుగాని, రెండింతలుఎక్కువ పరిమాణములోఉండెను. దక్షిణముగాఉన్న ద్వీపములేక స్టూవర్టు (Steuart) 800 చదరపుమైళ్ల విస్తీర్ణముమాత్రమే కలిగి ఉన్నది. న్యూజీలండుద్వీపములు మొత్తముపైని 10,000 చదరపుమైళ్ళవైశాల్యముకలిగి గ్రేటుబ్రిటన్ (Great Britan) ఐర్లెండు (Ireland) దేశములలో ⅙ వంతు తక్కువగాఉండెను. ఆ ద్వీపములుఅన్నియు ఒకవరుసగాఉండి 1,100 మైళ్ళపొడవునఉన్నవి. ఉత్తరముగా ఉన్న ఆక్లెండుద్వీపమున్నూ, నడుమనుఉన్న కేంటర్బరీ దీవియున్నూ, 46 మైళ్లుమొదలుకొని 250 మై

ళ్ళవెడల్పు సమముగా కలిగిఉన్నవి. ఉత్తరపుద్వీపములోకొంత భూభాగము సుమారు ఒకమైలువెడల్పులో ఉన్నది.

మన దేశమునందు అగ్నిపర్వతములు మిక్కిలి అరుదుగాఉన్నవి. న్యూజీలండుదీవులలో ఉన్నతమైన అగ్నిపర్వతములుగలవు. ఉత్తరపుద్వీపములో కొన్ని నశించిపోయిన అగ్నిపర్వతములు 2,000 అడుగులుమొదలుకొని 3,000 అడుగులువరకును ఎత్తులోఉన్నవి. మౌంట్ టాంగిరారో (Mount Tongiraro) అను అగ్నిపర్వతము 6,500 అడుగులఎత్తులో ఉన్నది. ఈపర్వతము సాధారణముగా మండుచుండును. అది ఇప్పటివరకును మండుచునేఉండెనుగాని పూర్వపుదినములవలెనే అగ్నిపర్వతములలోఉండెడి రాళ్లుకరగి పారెడుద్రవమును బయటికిత్రోసివేయుటలేదు. రుఅపిహు (Ruapehu) అను అగ్నిపర్వతము 9,100 అడుగులఎత్తును, మౌంటు ఇగ్మాంటు (Mount Egmont) 8, 300 అడుగుల ఎత్తునుగలవియై యున్నవి; కాని, ఈ రెండును ఆ దేశములో నశించిపోయిన అగ్నిపర్వతము

లు. మధ్యదీవిలేక కేంటర్ బరీ పడమటితీరమున పర్వతములు వరుసగానున్నవి. ఆపర్వతములవరుసయే సదరెన్ ఆలెప్స (Southern Alaps) అని పిలువఁబడుచున్నవి. యూరపుదేశములోనున్న ఆలెప్ (Alap) పర్వతములుఅన్నింటిలోనూ ఎక్కువ పరిణామముగలవియై మిక్కిలిప్రకాశించుచు అత్యున్నతస్థితినిపొందియున్నవి. ఇందుమౌంటు కుక్(Mount Cook)అను పర్వతశిఖరము 12, 739 అడుగులఎత్తుకలిగి మంచుగడ్డలచే కప్పఁబడి ఉండెను.

ఆదేశములో అనేకచెరువులుగలవు. న్యూజీలండుదేశము మితమైనశీతోష్ణస్థితినికలిగి ఇంగ్లండు (England) దేశముకంటె కొంచెమువేడిప్రదేశమై ఉండెను. మధ్యద్వీపముకన్న ఉత్తరపుద్వీపము (ఆక్లెండు) కొంచెమువేడి ప్రదేశమేగాని అది మిక్కిలి ఆరోగ్యకరమైనది. ఇంగ్లండులో సంవత్సరమునకు వేయిజనములో పదియారుగురుసిపాయీలు చనిపోవుదురు; కాని, ఈన్యూజీలండుదేశములో వేయికి అయిదుగురుమాత్రమే మరణింతురు. అక్కడ శీతోష్ణస్థితి

పండ్లు, పువ్వులు, కూరగాయలకు అనుగుణ్యముగా ఉండి గ్రేటుబ్రిటన్ దేశమునకువలెనే అభివృద్ధియగుచుండును.

న్యూజీలండుదేశములో గనులు విస్తారముగా ఉన్నవి. ఆదేశములోమిక్కిలి ప్రసిద్ధిఁజెందినగనులలో బంగారు, ఇనుపగనులు ముఖ్యమైనవి. క్వార్టాక్స (quartax) అను రాయికరుగుటఅనఁగా శుద్ధిచేయుటవలనను,నులనుత్రవ్వుటవలనను పైలోహములులభించును. పూర్వపుదినములలో బంగారము మూడుకోట్లపౌనులకు మించిన ఖరీదువరకును లభించెడిది. ప్రస్తుతము సంవత్సరమునకు పదిలక్షలపౌనులవరకును బంగారము ఎగుమతియగుచుండెను. ఇనుపఇసుక ఆద్వీపములబడ్డున కుప్పకుప్పలుగా కనఁబడును. ఆదేశము అడవిమొక్కలకుప్రసిద్ధిఁజెందినది. కొన్ని చిన్నచిన్న మొక్కలుగాను పెద్ద పెద్ద చెట్లుగాను పెరుగుచున్నవి న్యూజీలండుదేశము మొట్టమొదట యూరపుదేశస్థులచేకనుఁగొనఁబడినప్పుడు అక్కడ గోధుమలు, యవలుఅను ధాన్యము, వరిమొదలగునవి లేవు. ఇచ్చట అడవులు

విస్తారముగాఉన్నవి. ఆఅడవులలో దేదీప్యమానమైనవృక్షములుగలవు.ఇక్కడ తియ్యనిబంగాళాదుంపలుగలవు ఆదేశములో కొన్నిచెట్లయొక్క వేళ్లను ఆహారముగా ఉపయోగింతురు. కొన్నిజాతులకాయలనుగూడ భోజనపదార్థముగా ఆదేశస్థులు ఉపయోగింతురు.

న్యూజీలండుదేశము చంటిబిడ్డవలె దేశీయపు ముఖ్యజంతువుపదనఁగా ఒకజాతిచిన్నగబ్బిలమైఉన్నది. ఆదేశములో మనదేశమునకువలెనే ఎక్కడచూచినను కుక్కలును ఏఇంటిలోగాంచినను ఎలుకలునులేవు. ఈరెండుజంతువులును అదేశీయులచే అచ్చటికితేబడెను ఈ రెండుజంతువులమాంసమునుగూడ వారు భక్షింతురు. పూర్వము ఆదేశములోపందులులేవు. కెప్టెన్ కుక్ (Coptain Cook) అనునొక ఆంగ్లేయునివలన పందులు ఆదేశమునకుతేఁబడి ఇప్పుడు సమృద్ధిగాఉన్నవి. ఆదేశస్థులు పందులయొక్కమాంసమును కుక్కమాంసమువలెనే ఆహారముకొరకు నియమించుకొనిరి గాని అక్కడకుక్కలు నశించిపోయినవి. ఆదేశములో లెక్కలేనన్ని పక్షులుఉన్నవి. న్యూజీలండుదేశములో

వివిధములగు చిలుకలుఉన్నవిగాని కాకులులేవు. అక్కడ చిన్నరెక్కలుగలపక్షులుఉన్నవిగాని, అవిరెక్కలులేనిపక్షులలోనే జమఅనిచెప్పవచ్చును. ఆజాతులపక్షులలో ఒకదానిని కివి (Kiwi) అనిఅందురు. అది దాదాపుగా పెద్దకోడిపెట్టవలెఉండునుగాని సాధారణముగా కోడిపెట్టకన్న రెండుఅడుగులుఎత్తులోఉండును ఆదేశములోని వసించుచున్నప్రజలు ఈపక్షులనుఆహారముకొరకు వేఁటాడుదురు. వారికి ఈపక్షియొక్క మాంసము ముఖ్యమైనఆహారమని చెప్పవచ్చును. ఆపక్షి పగలంతయును అడవిలోఉండి రాత్రిబడినవెంటనే కటికచీఁకటిలో ఆహారమునిమిత్తము వెదకుకొనుచు ఊరిలోనికివచ్చును. ఈపక్షికి మనదేశములోనుండుపిల్లులు, గబ్బిలములు, ఋషిపక్షులవలెనే పగలు కళ్లుబాగుగాకనఁబడక రాత్రులయందు సునాయాసముగా ఎట్లుకనబడునో అట్లే ఆపక్షికికూడ రాత్రులయందు కళ్లుకనఁబడి అదిఆహారముకొరకు సంచరించుచుండును. ఆపక్షియొక్క కూతసమముగా ఈలను పోలిఉండును. వాటినివేఁటాడుటకువను. వేఁటకాండ్రు

ఆపక్షులనుపట్టుకొనుటకు వాటివలెనే ఈలనువేయుదురు. (అనఁగా కూయుదురు.) అందుచే ఆపక్షులు తమజతపక్షులు వచ్చినవనుకొని పొదలలోనుండిబైటకువచ్చును. అవి దగ్గరకురావేగమే అకస్మాత్తుగావేటకాండ్రువాటిని పట్టుకొందురు. మనదేశములో పందులను కుక్కలువెంటాడునట్లు ఆపక్షులను కొన్నివేళలయందు కుక్కలువెంటాడును. ఆసమయమందు వేటకాండ్రు దీపములను వాటిముందుపెట్టగానే వాటికివెలుఁగుచే కళ్లుఅంతగాకనఁబడక, ఎచ్చటికిగానిపారిపోవుటకువీలుచిక్కక, అతిసులువుగ వేఁటకాండ్రచేఁజిక్కును. ఆదేశపుప్రజలు ఈపక్షినే 'కివి' అనిపిలచెదరు. ఈపక్షులకు రెక్కలులేవుగనుక వాటికి ఆంగ్లేయనామము ఏప్టరిక్సు (Apteryx) అందురు.

ఈపక్షినిమీరు ఎప్పుడైనను చూచితిరా! అదిమనదేశమందు ఎచ్చటను కనఁబడదు. దానినిమనముచూడవలయునన్న ఆదేశముకెళ్ళవలసినదే. ఆపక్షియొక్క కాళ్లును, మెడయును మిక్కిలికురుచగాఉండి పెద్దముక్కుకలిగిఉండును. ఆపక్షియొక్క ముఖము

కోడిముఖమువలెనే ఉండునుగాని ముక్కునకిరుప్రక్కలను దీర్ఘమగుసన్నని వెంట్రుకలుఉండును. మనదేశమందలి కోళ్లనుచూచుచుంటిరిగదా! ఆకోళ్లజాతిలో మగకోళ్లనియు, ఆడుకోళ్లనియును, ఎరుపు, తెలుపు, నలుపుమొదలగు వివిధవర్ణములుకలిగిఉన్నట్లే ఆదేశమందలి కివి అనుపక్షిజాతిలో అనేకభేధములుఉన్నవి. మనదేశమందలికోళ్లకు తలపైని ఎర్రనికండఉన్న మగకోడనియు (కోడిపుంజు) కండలేనిది ఆడుకోడనియు (కోడిపెట్ట) చెప్పుదురు. ఆకండనే మనము ఆకోడియొక్క "జుత్తు" అనిఅందుము. న్యూజీలండుదేశములోఉన్న ఈపక్షులకు సామాన్యముగా తలపైనికండ (జుత్తు) లేదు. వాటికిముక్కున కిరుప్రక్కలనుఉన్నట్లే తలపైనికూడ సన్నని వెంట్రుకలు చెదరిఉన్నట్లుండును. దానియొక్కశరీరము కోడిశరీరమువలెనే పలుచగా ఈకలుతోకప్పఁబడిఉండును. ఈపక్షులకు వెనుకప్రక్కను కోళ్ళకువలె నిడుపగుఈఁకలసమూహముఉండదు. ఆపక్షులు ముడిచిపెట్టుకొనికూరుచున్నగాని పడున్నగాని అండాకారము

గా ఉండును. ఈపక్షులయొక్క ఎముకలు ఆదేశములో విరివిగాకనఁబడును. వాటిఎముకలు సామాన్యముగా నిప్పుకోడి (Ostrich) ఎముకలవలెనే ఉండునుగాని వాటికన్నమిక్కిలిపెద్దవి. ఈపక్షులలోనొకజాతి 14 అడుగులఎత్తులో ఉండును. దానికినిగూడ రెక్కలుఉండవుగాని మిక్కిలిపొడవుగలకాళ్లుఉండును. ఆపక్షులయొక్క గుడ్లు 10 అంగుళములపొడవును 7 అంగుళములవెడల్పును గలవియైయుండును. మనదేశములోఉన్నట్లు ఆదేశములో పాములులేవు. కొన్నిఅపాయకరముగాని బల్లులుమాత్రముఉన్నవి. ఆబల్లులనుమిక్కిలి భయముతో వారు పట్టుకొందురు.

యూరపుదేశమునకువలెనే ఆదేశములో చిన్నపురుగులు లెక్కలేనన్నిలేకపోయినను ఇసుకఈఁగలు (Sand flies) సముద్రపుబడ్డునను, దోమలుఅడవిలోను మసులుచుండును. న్యూజీలండుదేశమునకు చుట్టు ఉన్న సముద్రములో చేపలు విస్తారముగా ఉన్నవి. మనదేశములోఉన్నట్లు ఆదేశమందు లవణములేదు. ఆదేశములోసముద్రపునీటిలో నానబెట్టినచేఁపలను ఉప్పున

కుబదులుగా వాడుదురు. సముద్రములోఉండు సీల్సు (Seals) అను ఒకవిధమగు క్రూరజంతువులనుకూడ పట్టుకొని వారుభుజింతురు. ఆదేశములోఉన్ననదులలో కొమ్మెరపామువలెఉండు చేపలుగలవు. ఆచేఁపలయొక్క ఆకారము పాముపోలికనుఉండును.

వారి నమ్మకము చొప్పున వారి పూర్వులు శామో (Samoa) ద్వీపములనుండి రారోటాంగా (Rarotonga) దేశమునకువచ్చి అచ్చటనుండి ఈన్యూజీలండుదేశమునకువచ్చిరి. గనుక ఆదేశములోనివసించువారలు మావోరిస్ అని పిలువబడుదురు. రారొటాంగాదేశమునకును న్యూజీలండు దేశమునకును 3,000 మైళ్లదూరముఉండును. వారు మొట్టమొదట దేశమువిడచి మరియొకదేశమునకువెడలుటకు పదునెనిమిదితరములుదాటినవి. అనఁగా అయిదువందల సంవత్సరములుదాటవచ్చినవి. వారు ఈదేశమునకు ఎక్కివచ్చిన పెద్దజంటపడవలను అక్కడే ఇప్పటివరకును దాచిపెట్టిరి. వారు నావయాత్ర చేయుటకు తగినంతభోజనసామాగ్రిని దాచిపెట్టుకొని కుక్కలను ఎలుకలనుకూ

డ తీసుకొనివచ్చిరి. వారు వేసవికాలారంభములో చెట్లుఅన్నియును పువ్వులతో వికసిల్లునప్పుడు న్యూజీలండు దేశమునకు చేరిరి. వారు ఆ దేశములో చేరఁబడినందులకు వారి యుద్దేశములు అన్నియును తెలుపుటకు వారందరిలోను ఒకడు ముఖ్యుఁడుగ నేర్పరుపఁబడి తరుచు ఉపన్యసించుచుండును. వారు అచ్చటికి వచ్చుసరికి న్యూజీలండు దేశములో మనుష్యసంబంధమయిన నివాసస్థులు లేరు. వారుపడవలలో ఎక్కివచ్చి అనేక సంఘములుగా వారు అనేక సారులు వివిధస్థలములలో దిగుటచేత ప్రతి తెగవారును వారివారి పూర్వుల కథయొకటి చెప్పుకొనుచుండిరి మొట్టమొదట ఉత్తరపుద్వీపము ప్రజలతో నిండెను అన్య దేశమునుండివచ్చి ఇచ్చట నివసించువారలే మారిస్ అనియు, న్యూజీలండు దేశస్థులనియు అనఁబడుదురు.

న్యూజీలండు దేశస్థులు పొడవులో సమముగా ఆంగ్లేయులను సరిపోలుదురు. ఆంగ్లేయులకన్న ఆ మనుష్యులు కొంచము పొడవైన దేహములను, భుజములును, పొట్టికాళ్లును కలిగిఉందురు. వారియొక్క ముఖము అండాకారముగాను, నుదురుసంకుచితముగాను, అస్పష్టముగానుఉండును. వారిముక్కు ఒక్కొక్కప్పుడు వంకరగానుండునుగాని తరుచు సమముగాను, విశాలముగాను, నోరువెడల్పుగాను, పెదవులు దళసరిగానుఉండి వాటిదిగువను తెల్లనిచిన్నపండ్లవరుసలుఉండును. వారితలమీఁద వెంట్రుకలుసాధారణముగా నల్లగాఉండును. కొంతమందిమనుష్యులకు మాత్రము ఎర్రని లేఁతఛాయగలజుత్తుఉండును. వారు తలమీఁదివెంట్రుకలను పొడవుగా పెంచుకొనుటచే ఆవెంట్రుకలసముదాయము మొగముపైఁబడుచు వెదజల్లినట్లుఉండును. వారిలో ముఖ్యులుమాత్రమే తలపైనికోడిఈఁకలను ఒకటేకుచ్చుగాగట్టిబెట్టుకొందురు. ఆదేశములో తగుమాత్రము మనుష్యులకు మాత్రమేగడ్డములుఉన్నవి. ఎందుచేతననగా వారికిమొగముపై వెంట్రుకలుకనఁబడినప్పుడు సాధారణముగా అల్చిప్పలతో పెరుకుట ఒక వినోదము. యూరపు దేశీయులు ఆదేశమునకురావేగమే ఈఅలవాటు తీసివేయబడినదగుటచే ఇప్పుడు కొంతమందికిమాత్రము గడ్డములుఉన్నవి.

ఆదేశమందలి చిన్నపిల్లలకు విశాలమైనమొగ
మును, నాజూకుకానిపెదవులును, పెద్దనోరును, పరచి
నట్టున్నముక్కును, కలిగియుండి చిక్కుడీయనిజుట్టుఅ
క్రమముగావ్రేలాడుచుండును. ఆదేశమందలిస్త్రీపురు
షులు పసితనమునందే వివాహమునుచేసికొందురు. వి
వాహమైనపిదప భార్యలుతమభర్తలయెడల అద్భుత
మగు ప్రామాణికభక్తితోఉందురుగాని వివాహము
కాకపూర్వము వారుకేవలము పోకిరితనముగాఉందురు.
ఆదేశస్థులు మనోహరమైన అకారముగలవారు. వారు
చేసెడికఠినమగుపనులును, త్వరలోనే పిల్లలుపుట్టుట,
అనఁగాకుటుంబవృద్ధిఅగుచుండుటవలనను వారిమనోహ
రమైనరూపమును రూపుమాపుటకు కారణములై ఉం
డెనుఆదేశములోఉన్న ఆడువారును,మగవారునుకూడ
మిక్కిలిప్రసిద్ధిచెందిన ఈఁతగాండ్రు. (బాగుగాఈద
గలరు) వారిశరీరాకృతి ఇంచుమించుగా గోధుమవర్ణ
మును పోలిఉండును. కొంతమంది చాలపరిశుభ్రము
గాఉందురుగాని తక్కినవారు మిక్కిలినల్లగాఉండివారి
పచ్చబొట్లను తెలిసికొనుటకే మిక్కిలికష్టముగాఉం
డును.

ఆదేశములో నివసించుచున్న చాలాజాతులప్ర
జలు వారిసుందరదేహమును రూపుమాపుటకు ప్రయ
త్నించుటలో మారిస్ అనుజాతివారు తక్కినవారిని
మించియుందురు. ఆదేశస్థులరూపమును చెడగొట్టుట
పచ్చబొట్లుపొడిపించుకొనుటవలననే. పురాతనపుఆపచ్చ
బొట్టుజ్ఞాపకార్థముగఉండి చాలామట్టుకు అంతటను
వ్యాపించిఉన్నది. న్యూజీలండు దేశములో మొద
టకాఁపురము ఏర్పరచుకొనినపుడు వారిసాంప్రదాయ
మునుఅనుసరించి మొగముపై పచ్చబొట్లుపొడిపించుకొ
నుఅలవాటులేదుగాని వారుఆదేశమునకువచ్చినతోడనే
యుద్ధమునకుచిహ్నాగావారిముఖములనునలుపుచేసుకొ
నుఅలవాటుపుట్టెను. యుద్ధములుఅరుదైనప్పుడు ఎల్లప్పు
డునుపోరాడుటకు సిద్ధముగానుంటిమనిచెప్పుకొనుటకు
పచ్చబొట్లనువేయించుకొనుటఒకమామ్మూలుఅయినది.

న్యూజీలండుదేశములో మగవారలు, మొగ
మునకును, తుంట్లకును, తొడలకును, ఆడువారుపెద
వులకును, గడ్డములకును. కనురెప్పలకును సాధారణ
ముగా చిన్నని నిలువుగీతలుగ పచ్చబొట్లనువేయించు

కొందురు. అన్నిజాతులవారికినిగూడ పచ్చబొట్లుమూర్కులు ఒకతీరుననేయుండును. వారు పచ్చబొట్లువేయించుకొనుటకు పదునెనిమిదిఅంగుళముల పొడవుగలకొయ్యసెమ్మెవలెనున్న చిన్నకర్రయు, ఎముకగాని, రాయిగాని, ఆల్చిప్పగాని, ఇనుముగాని మొనకలిగియున్న ఆయుధమునువాడుదురు. ఈఆయుధములుఅన్నియు ఆకారములో వేరువేరుగాఉండి కనురెప్పలకును తదితరభాగములకును సరిపోవునంతటి వివిధాకృతులుగాఉండును. పచ్చబొట్లను పొడుచుటకుముందుదానిఆకృతినిమొదట చర్మముపై వేసినతరువాత వాడియైన ఒకఆయుధముయొక్క మొనను నల్లనిరంగులోముంచి కొయ్యసెమ్మెలతో చర్మముపై అద్దుదురు. అటుపిమ్మట ఆఆయుధములను పరిశుభ్రముగాతుడిచివేసి మరియొకపర్యాయమునరిచూచుకొందురు.

పచ్చబొట్లను పొడిపించుకొనుట మిక్కిలిబాధకరమైనపద్ధతి. ఒకపర్యాయము శరీరములో ఏదైన ఒకభాగమునకు పొడిచినఎడల విస్తారముగా మంటఁబెట్టును. ఈఅలవాటు యౌవనదశలో ఆరంభింపఁబడి

వృద్ధాప్యమువచ్చునరికి శరీరమందంతటను గప్పఁబడును. ఆదేశములో వారిగురువులే వారికిపచ్చబొట్లను వేయుదురు. వారుపచ్చబొట్లుపొడుచునప్పుడు పొడిపించుకొనువారిబాధ నివారణముకొరకు వారు ప్రాచీనమైనపాటలనుపాడుదురు. కొన్నివిషయములలో బాధనుజెందువారు అధికవేదనముచే సణగుకొనుటను అణచివేయుటకు ఆతువారుకూడ పాటలనుపాడుదురు. అందువలన పచ్చబొట్లువేయించుకొనువారు వానినిసూచుచుందురు. పచ్చబొట్లు పొడిపించుకొనుటవలన లాభమేమన వారినిజూచువారికి భయముకలుగజేయుట ! అదీగాక ఆదియే ఆదేశపుమనుష్యులకు ఘనతగాను, అలంకారముగాను ఉండెను. యుద్ధములో భయంకరముగాకనఁబడుటకు ఉన్మత్తులను తరుచుగాపచ్చబొట్లుపొడుచువారికి అప్పగింతురు;. అందులకువిరోధించువారిని తుపాకులతో కొంతదూరమువరకును తరుముదురు. ఈఅలవాటుఇప్పుడు అంతమైపోయినది. అట్లగుటకుముఖ్యముగా ఆంగ్లేయులఅధికారమే కారణభూతమైనదని ముమ్మాటికిని చెప్పవచ్చును. ఆదేశ

ములో స్త్రీపురుషులు వారిచెవులయొక్క తమ్మెలకు రంధ్రములనుచేసి, ఆరంధ్రములగుండా పచ్చరాళ్ల ముక్కలను, చౌరిచేపపండ్లను, చచ్చిపోయిన మనుష్యులదంతములను, పక్షులయొక్క ఎంట్రుకలు మొదలగువానిని వ్రేలాడగట్టుకొందురు. ముక్కురంధ్రములకు నడుమనున్న ఉపాస్థికిరంధ్రములనుపొడిచి మంచితరుణములయందు ఆరంధ్రములలో పక్షులయొక్క ఈకలనుఉంచుకొందురు. ఆదేశములోస్త్రీలు కొన్నిపురుగులయొక్క గుడ్లపైనుండు పెంకులను కంఠభూషణమువలె తమంతటతామే అలంకరించుకొందురు. వారు నీలవర్ణపుగాజుపూసలను అమితముగా ప్రేమింతురు.

కంటిరా, వారిఅభ్యాసములను! మనదేశములో పచ్చబొట్లు దేహమునిండ అన్నిజాతులవారలును వేయించుకొనెదరా? వాటియందు అనురాగముఉన్నప్పటికిని ఆదేశస్థులకువలెనే కనురెప్పలకును, మొగమునకును పచ్చబొట్లుపొడిపించుకొందురా? ఒకవేళ పొడిపించుకొందురనియే అనుకొందుము; న్యూజీలండు

దేశస్థులవలెనే మొగమునిండ వికారముగ నిడుపుగీటులుగ వేయించుకొందురా? ఆదేశస్థులకువలెనే వారి రూపములను ఈపచ్చబొట్లు పొడిపించుకొని రూపుమాపెదరా? మనదేశమందలి సాధారణముగా నుదిటికిని, చేతులకును, పాదములకును, పంచములు పచ్చబొట్లను పొడిపించుకొందురు. వారివలెనే శరీర అవయవము లన్నిటికినిపొడిపించుకొను అలవాటుమన ప్రాంతములయందు ఇప్పటివరకును అంకురింపలేదు. మనదేశమందలి పచ్చబొట్లను అందముగానుండుటకు మంచిమంచిఆకారములను ఏంచుకొని వేయించుకొందురు. అందులకు ఆదేశములోఉన్న ఆయుధములవలె మనకులేవు. అదీగాక అన్నిఆయుధములుగూడ మనకుఅవసరములేదు. మనదేశములో పచ్చబొట్లువేయువారు ఎరుకలు. వారు పచ్చబొట్లనుపొడుచుటకు సూదులను ఆయుధములుగా ఉపయోగింతురు. మనకు ఏ ఆకారముకావలసిన ఆ ఆకారమును నిర్ణీతస్థలములోపుల్లతోగాని, సూదితోగాని చర్మముపై వేసి ఆయాఆకృతికి కావలసినవైశాల్యమునుబట్టి సూదులను

ఒకతుకట్టుగాఁగట్టి, కాకరఆకు పసరులోగాని, అవిసెఆకుపసరులోగాని, వాటినిముంచి, శరీరముపై వేసిన ఆకారముపై పొడుచుదురు. పిల్లలకు వేయుసమయమందు సన్ననికంఠముతో చిన్నచిన్నపాటలనుపాడుచు వారిని బుజ్జగించుచుందురు. వారుపచ్చబొట్లువేయునప్పుడు బాధ అనుభవశీలురకు తెలిసినదే కదా! ఆ దేశస్థులకువలెనే మన దేశములో గురువులుఉన్నప్పటికిని వారుపచ్చబొట్లనువేయరు. మన దేశమందలి మానవసంబంధమైనఅలంకారములు పెక్కులుఉండుటచేత వారివలెనే ఎముకలను, పచ్చరాళ్లను మొదలగువానిని అధికముగా ప్రేమింపరు.

ఆదేశస్థులకు మనదేశస్థులకువలెనే నూలువస్త్రములుగాని, పట్టువస్త్రములుగాని, లేవు. వారు అవిసెనారను వినియోగించి అదియేచాపలవలెఅల్లుదురు. ఒకచాప సామాన్యముగా ఒక చిన్నగుడిసెవలె ఉపయోగించును. ఆచాపలయొక్క పరిమాణము సుమారు మూడుఅడుగులచదరము మొదలు అయిదుఅడుగులవైశాల్యమును, ఏడుఅడుగులు పొడవునుకలిగిఉండు

ను. సూదులను ఉపయోగించకుండగనే వారుచాపలనుచేతితో అల్లుదురు; గాని ఆపనిచాలావిసుగును పుట్టించును. ఆఅవిసెనార రెండుమూడువిధములుగ ఉండును. అందులో ఒకటినాజూకుకాని కొంచెమునునుపును, మెరుపునుకలిగి, పట్టువలెమెత్తగాఉండును. చాపకుచివరను పెద్దఅంచునేయుదురు. ఒక్కొక్కచాపకు అంచుఅడుగువరకును వెడల్పునఉండి అనేకవిధములుగాఉండును. ఆచాపలకు రంగులువేయుట చాలమట్టుకు అలవాటైఉన్నది. వారు ఆనారతో చిన్నచిన్నవస్త్రములను అల్లుదురు. ఆచిన్నవస్త్రములు ఆదేశపుస్త్రీలచే లోపలివస్త్రమువలె ముఖ్యముగా ధరింపబడును. వారిదుస్తులలో మరియొకనిబంధన ఏమనఁగా:— ఆరుఅంగుళములపొడవుతో చిన్నదారములుకలిగి శరీరమునకు ప్రతిభాగమునకును వ్రేలాడుచుండును. వర్షాకాలమునందును, వర్షములుమెండుగా కురియుదినములలో వారుఒకసంబంధమైనరెల్లును ఉపయోగింతురు. ఆరెల్లునుధరించినమనుష్యునకు తలమాత్రమే పైకిఉబికిఉండును.

వర్షమువచ్చునప్పుడు వారు ఆరెల్లునుధరించి దిగువను నేలపై నేకూరుచుందురు. వారు తలనుమూయుటకు ఏమియునుధరింపరు. ఆదేశములోపిల్లలు ఆరు, ఏడు సంవత్సరములప్రాయము వచ్చువరకును దిగంబరులుగాఉందురు వారుఅల్లెడిచాఁపలు ఇప్పుడుసాధారణముగా ఆంగ్లేయులకు కంబళ్ళుగాఇచ్చివేయఁబడెను. వారుచాఁపలనుఅల్లుటకు కొన్నిగాదికొయ్యలను ఆరుఅడుగులదూరమున వేరువేరుగా భూమిపై పాతిబెట్టుదురు. ఆకొయ్యలపైనిఅడ్డముగాఆకారముఏర్పరుపదును. ఆఆకారమునుఅనుసరించి వారుచాఁపలను నేయుటఆరంభింతురు.

న్యూజీలండు దేశములో వరిమొక్కలులేవు. చేఁపలను, అడవిమొక్కలయొక్కవేళ్లును, తియ్యనిబంగాళాదుంపలును, పక్షులును, ఎలుకలును, కొన్నిజాతులపండ్లును ఆదేశములోనివసించుచున్నవారికి వాడుకగాఉన్నభోజనపదార్థములు. దాదాపుగా చుట్టుప్రక్కలనుఉన్న సముద్రములోకనఁబడు చోర్రిచేఁప తప్ప తక్కిన చేఁపలను అన్నిటిని వాడుకభుజించెదరు

వారు చోర్రిచేఁపయొక్కపండ్లను ఆభరణముకొరకు సంపాదించి జాగ్రత్తగాదాచుదురు. ఆదేశములో నదులలోఅణఁగఉన్న గొప్పపరిమాణముగల కొమ్ముచేఁపలను ఆహారమునకుఘనముగా గౌరవించెదరు. వారు చేఁపలనుతరచుగా సముద్రపునీటిలోనానబెట్టి, పిమ్మట వాటినన్నిటిని ఎండవేసి జాగ్రత్తపెట్టుదురు. మనదేశమునకువలెనే ఆదేశములోలవణములేదన్నసంగతియింతకుముందేవినియున్నాముగదా! వారికి ఉప్పుకావలసినప్పుడు ఉప్పుచేఁపలను లవణమునకు బదులుగా వాడుదురు లేదా ఆచేఁపలను నీళ్లలోనానఁబెట్టి ఆనీళ్లనైనను లవణమువలెవాడుదురు. వారు చేఁపలను వరుగుచేసిజాగ్రత్తపెట్టుదురు. నత్తగుల్లలలోనుండుజలజంతువులు వారికి భోజనమునకుచాలా ఉపయోగించును. ఆగుల్లలను వారు వర్షాకాలపు భోజనమునకు జాగ్రత్తపెట్టి అదివరకు వరుగుచేసిన చేఁపలవలెనే వర్షాకాలమునందు ఆహారముగా ఉపయోగించుకొనెదరు.

ఆదేశములో పెద్దపెద్దగ్రామములు సముద్రతీరమునఉన్నవి. ఆదేశపుప్రజలయొక్క భోజనసామ

గ్రిలో చాలాభాగము సముద్రములోనుండి సంపాదింపఁబడును. అడవిమొక్కలయొక్క వేళ్లు వారిభోజనపదార్థములలో ముఖ్యమైనవి. వాటిని భూమిలోనుండిత్రవ్వి తొమ్మిదిఅంగుళముల ముక్కలుగాకోయుదురు. ఆముక్కలు ఒకసంవత్సరమువరకు ఉంచినపిమ్మట వాటిని కర్రసంబంధమైన భాగమునుండి పిండి వేరుపడుటకు ఏకుదురు. తియ్యని బంగాళాదుంపలను కూడ విస్తారముగా వారు భోజనమునకు ఉపయోగింతురు. న్యూజీలండుదేశములో పూర్వము ఎలుకలు గుంపులుగాఉండెను. ఆఎలుకలు ఆహారమునకుమిక్కిలి అభిరుచిగాఉండునని వాటిని బోనులతోపట్టుకొందురు. నార్వే (Narway) దేశమునుండి ఆదేశమునకు తీసుకొనివచ్చినఎలుకలను వారుతినరు. వారు భోజనము నిమిత్తమై కుక్కమాంసమును అమితముగా గౌరవింతురు. న్యూజీలండుదేశములో ఒకగ్రామమునందు ఒకకుక్కనుజంపుట మిక్కిలిఘనకార్యము. కుక్కలను చంపినపిమ్మట ఆమాంసములోకొంతభాగము బహుమతిగా వారిహితులకుఁపంపుదురు. ఆదేశమునకు పందులను

ఒకఆంగ్లేయమహానుభావుఁడు తీసుకొనివచ్చెనని ఇంతకుపూర్వమే చదివితిమిగదా! ఇప్పుడు ఆపందులు దేశమంతటనువ్యాపించెను. వారు పందులమాంసమును తక్కినభోజనపదార్థములకన్న ముఖ్యముగ ఇప్పుడుఎంచుకొనిరి.

మూరిస్ జాతివారు నాగరికతలో మిక్కిలిహీనదశలోఉండిరి. మనదేశములోఉన్నట్లు ఆదేశస్థులకు కుండలుగాని, బిందెలుగాని, చెంబులుగానిలేవు. వారియొక్క చెంబులు, బిందెలుమొదలగునవి కాయదినుసులతోగాని, కర్రతోగాని తయారుచేయుదురు. వాటిని నిప్పుమీఁదపెట్టుటకు వీలులేకఉండును. వేడిచలమలవద్ద కాఁపురముఉన్నజనులుమాత్రమే వారిభోజనములను ఉడకబెట్టుకొందురు. తక్కినవారికి వారిఆహారమునుఉడకబెట్టుటకు రెండుమార్గములుఉన్నవి. కాల్చి పక్వముచేయుట మొదటిదియు, ఆవిరిచేతవండుటయునుమాత్రమే వారిమార్గములు. ఆవిరితో భోజనమునువండుటకు భూమిపై ఒకకన్నమునుత్రవ్వి దానిలో నిప్పునురాజబెట్టుదురు. కొంతసేపటికి ఆగోయిలోమం

డుచున్నకర్రిలలో నారింజపండు పరిమాణమునఉన్న రాళ్లనువేయుదురు. అటుపిమ్మట ఆరాళ్ళను తేలికగా కప్పుదురు. ఆరాళ్లుబాగా ఎఱ్ఱగాకాలినప్పుడు సగము పైకితీసివేసి భోజనపదార్థములను అందులోఉంచి ఆవిరినిపుట్టించుటకు కాలినరాళ్ళపై నీళ్ళనుచిలుకరించి అంతయును శుభ్రమైనఆకులతోడను, కాలినరాళ్ళతోడను, మన్నుతోడనుమూయుదురు. అటుపిమ్మట భోజనపదార్థములను నిప్పువద్దఉంచుటవలన కాలి పక్వమగును; కాని మారిస్‌జాతివారుఈమాదిరివంటను తృణీకరించిరి. వారికివేడినీళ్ళుకావలసినప్పుడు ఎఱ్ఱగాకాలినరాళ్ళను నీళ్ళతోనిండిఉన్న కర్రిచెంబులలో బడవేయుదురు. కొంతసేపటికి ఆచెంబులలోఉన్ననీళ్లు అన్నియును వేడినీళ్లుఅగును. ఇప్పుడు ఆదేశములోవంటనొండుకొనుపాత్రలు ప్రతిగృహమునందును సమృద్ధిగా ఉన్నవి. ఆదేశములో భుజించుటకు పత్రములుగాని, కంచములుగానిలేవు. వారు భోజనమునుచేయుటకు ఎల్లగిసెనారగంపలను ఉపయోగింతురు. భోజనమునకు వచ్చినప్రతివారును ఆహారముఉంచిన గంపచుట్టును

అయిదుగురుమనుష్యులుచొప్పున గూరుచుండి కలసిభుజింతురు. స్త్రీలు మగవారలతో కలసిభుజింతురు. యూరపుదేశీయులు (ఆంగ్లేయులు) ఆదేశములో తొలుతప్రవేశపెట్టిన అలవాటులలో చుట్టలుత్రాగుట ఒకటియైయున్నది. అంతకుపూర్వమువారు చుట్టలు కాల్చుటఎట్టిదోఎరుగరు. ఆదేశమునందు మగవారలవలె ఆడువారుకూడ చుట్టలనుత్రాగుదురు. మారిస్‌కు మత్తుకలుగఁజేసెడి మద్యపానములులేవు.

మారిస్‌గ్రామములు సముద్రతీరమున సముద్రశాఖలమరుగునను నదులయొడ్డునను, సరస్సులసరిహద్దులలోను ఉన్నవి. ప్రతికుటుంబమువారికిని స్వంతగృహముఒకటిఉండి స్వల్పమైనఆవరణతో చుట్టుకొని ఉండెను. వారిగుడిసెలు నాజూకుగానిపచ్చికతోను, రెల్లుతోను, కర్రిచట్టములపై కట్టఁబడి ఆరెల్లుతోనే నడికొప్పులనునిర్మించి ఎఱ్ఱరంగువేయుదురు. ఇంటియొక్క వెన్నుఇంటినడుమనుఒకస్తంభముతో బలపరుపఁడును. ప్రతిగుడిసెకును రెండుత్రోవలుఉండి వాటినడుమనుఒక కర్రను జారవిడుచుటవలన గుమ్మము మూయ

నక కుక్కలవలెభుజింతురు. కాఁబట్టి నిరుపేదలు ఒక వేళ టాపుఅయినఎడల వారికి ఇదియొకకఠినమైన శిక్షగాఉండెను. వారిలో పెద్దలను, గురువులను, ప్రజలతో పరిచయముగామాట్లాడుటకు చేరనీయకుందురు. ఆదేశస్థులు తొలుతపట్టుకొనిన చేఁపను, మొదటత్రవ్విన తియ్యనిబంగాళాదుంపను, వారుభుజింపక దూరముగాఉంచుదురు. వాటిని వారిగురువులకు ఆహారమునిమిత్తమై సమర్పించుకొందురు. పవిత్రమైనవస్తువులను దాకుటవలన ప్రజలు టాపుఅగుదురనుకొని ఆవస్తువులనువారిఇంటిలోనుండిఇతరులకిచ్చువరకునువారుసంఘములనుండిబహిష్కరింపఁబడినటులఎంచబడుదురు.టాపునుఉల్లంఘించువారు భగవంతునిచేతను. మనుష్యులచేతనుకూడశిక్షింపఁబడుదురు. భగవంతునిశిక్షమనమనుష్యులనుజబ్బుపరచిచంపివేయును.టాపుజాతివారు మనుష్యులకు చావునుగలుగజేసి, ఆస్తినిపోఁగొట్టి,సంఘముల నుండిబయటికిత్రోసివేసి,అష్టకష్టములనుబెట్టుచు, ఇహమునందుభగవంతునికన్నఎక్కుడుగబాధింతురు ఆదేశములోకొంతమందివారి తల్లిదండ్రులతోకలసి

రోరొకో (Roroko) చెట్టుయొక్కకొమ్మలను చేతులతోధరించి, టాపూడ్ (Tapued) అయిన వారిభుజములపైనిడుంచి "ఆహా! భయంకరముగా దిగులుపుట్టించెడి టాపూ, ఇఁకనుఇక్కడితో వెడలుము." అనిచెప్పుదురు. ఈపద్ధతి ఇప్పుడుదాదాపుగా త్రోసివేయఁబడెను.

పదుగురు సమావేశమైనప్పుడు పురుషులును, స్త్రీలును వారిముక్కులనుజతగా అణచిపట్టుకొని మెల్లగావ్యసనకరమైన మూలుగుతో వారికష్టసుఖములను ఒకరికొకరు విచారించుకొనుచు, కన్నీటిచినుకులనువదలుదురు. కలసికొనువారు దగ్గరబంధువై ఉండి, చాలాకాలమునుండి స్థలాంతరమునకు పోయినవారైన, వారిపద్దును, ముక్కులుఅణచుకొనుటయును, ఒకఅరగంటవరకును నిరంతరముగాఉండును. పరిచయముగలవారు అకస్మాత్తుగా సమావేశమైనప్పుడు ఒకరిముక్కులనొకరు నొక్కుకొందురు. వారుముక్కులను నొక్కుకొనుట చేతితోగాక ముక్కులతోనేఒకరినొకరు నొక్కుకొందురు. వారిముక్కులుకలసి

కొనినప్పుడుమాత్రమే ఈఅభివందనము ఘ్రాణశక్తిపరె నిరూపింపఁబడును. ఇది ఆదేశస్థులకు వందనమునకు మారుగానుండుటలవాటైఉండెను. ఇప్పుడు నాటిపూర్వపుఆచారమువెడలి వందనమునకుమారుగా చేతులనుఆడించుటకు తావిచ్చుచుండెను.

చూచితిరా! ఆదేశస్థుల ఆచారములను. ఇప్పుడుఅట్టిఆచారములు మనదేశమునందుగాని, మరిఎచ్చటనైననుగానిఉన్నఎడల ఎంతఆశ్చర్యముగాఉండును. పరిహాసము చెయుటకు మంచి తావిచ్చును కదా! ముక్కులను రాచుకొనుటయు, ఎవరిముక్కును వారు చేతితోగట్టిగాఅణచిపెట్టి కష్టశుఖములను చెప్పుకొనుచు రోదనముచేయుటయు అభివందనమఁట! ఇదే వారిదేశాచారమఁట! చేతులనుజోడించి నమస్కారముపెట్టుటకుమారుగా ఆదేశపుప్రజలు ఇట్లుచేయుట వారిసాంప్రదాయమఁట! శిష్యులులేనిగురువులు భుజించుట అన్నిటికంటెను విచిత్రముగానున్నది. మనదేముఁనందు గురువులుఉన్నప్పటికిని శిష్యులులేనివారు తమభోజనమును చేతితోతాకకుండ భూమిపైవంగి

శునకములవలెభుజింతురా? ఆదేమునందుశిష్యులులేనిగురువులువారిభోజనమును చేతితోతాకినవారిచట్టమునకు విరుద్ధముగ నడచినవారగుదురఁట! పూర్వమున్యూజీలండుదేశాచారము ఎంతప్రతిబంధకముగ ఉన్నదోచూచితిరా! ఇప్పటిదినములలో అట్టికఠినమగుచట్టములుఉండినఎడల గురుత్వమునకుగాని, శిష్యత్వమునకుగాని ఎవరైననుఅంగీకరింతురా? పాపము! ఆదేశపుప్రజలు మిక్కిలిపశ్చాత్తాపపడినపుడు గురువులభుజములపై ఒక చెట్టుకొమ్మలనువాల్చి ప్రార్థించుచుందురట! ఆదేశములో పూర్వపుఆచారములును, పద్ధతులును దాదాపుగా ఇప్పుడుమార్చివేయఁబడెను.

మారిస్ ముఖ్యమైనవాచాలకులు. పొలములలోపనిచేయునప్పుడును, నడచునప్పుడును, ఎండలో చలికాచుకొనుచున్నప్పుడును, వారుకులాసాసంభాషణమున విశేషకాలమును పొద్దుపుచ్చుదురు. ఒకబాటసారి, వాఁడుఇంటివద్దనుండి ఎప్పుడుబయులుదేరెనో, తోవలోఏమిచేసెనో, ఎవరినిజూచెనో, దేనినిగురించిమాట్లాడెనో, తరుచుగావానిపిల్లనగ్రోవితనజడి

లో ఎట్లుఉంచుకొనెనో, ఎక్కడ గూరుచుండెనో, ఎక్కడపరుండెనో, వాఁడు తిరిగిఇంటికివచ్చినప్పుడు అన్నియునుజ్ఞాపకముంచుకొని పూసగుచ్చినట్లుముచ్చటించును. వారికిమాట్లాడుటకు ఏమియునుతోచనప్పుడు మాయకథలవలె పెద్ద (కల్పిత) కథలను చెప్పకొందురు.

— వినోదములు —

న్యూజీలండుదేములో చిన్నబాలురను, బాలికలును, నిర్మలమైనసాయంకాలములయందు మిక్కిలి వినోదముగాపాడుదురు. వారు ఈవేడుకనిమిత్తము వారితలలో పువ్వులను, ఈకలనుపెట్టుకొని, వారి ముఖములకు ఎర్రరంగుగాని, మసిబొగ్గువంటి నల్లని రంగుగాని వేసికొందురు. వారు పాటలనుపాడునప్పుడు చాలాభాగము అభినయముతో గూడుకొనిఉండును. వారిలో మంచిగాయకులు ఒక్కొక్కపాదమును పా

రంభించిముగింతురు; అటుపిమ్మట పిల్లలుఅందరును పల్లవినిపాడుదురు. వారు ఆపాటనుపాడునప్పుడు రొమ్ముపైని ఒకచేయిచరచుచు, ఎత్తుచు, తక్కినదానిని పైగాఆడించుచుందురు. వారుఅందరును ఒక్కమారుగాపాడునప్పుడు విశేషశబ్దమునుకలిగిఉండును. వారి మాటలును, చర్యలును, తరుచుగా అమర్యాదగానుండును; గాని, కొన్నివేళలయందు వారిఉద్దేశములు మృదువుగాను, చక్కగానుఉండును. ఆదేశస్థులకు పిల్లనగ్రోవియును, తుత్తురాయనుఅను సంగీతసంబంధమైన రెండు ఆయుధములుమాత్రముఉన్నవి. పిల్లనగ్రోవిపొడవులో మూడు అంగుళములుమొదలు రెండుఅడుగుళములవరకును రెండుకొనలునుగూడ తెరకొని రెండుగాని నాలుగుగాని రంధ్రములుకలిగిఉండును. పూర్వకాలమునందు పిల్లనగ్రోవిలు మానవసంబంధమైన ఎముకలతో తయారుచేయఁబడుచుండెను; ఇప్పుడు అవికర్రతోనిర్మింపఁబడినవి. కర్రతోచేయఁబడిన ఆపిల్లనగ్రోవిలు ఏదైనఒకకన్నమునుండి మాత్రమే ఊఁదఁబడుచున్నవి. వారిబాకాలు కర్రతో

తయారుచేయఁబడి ఐఁదుఅంగుళపొడవులో ఉండును. ఆ బాకాలను వారు యుద్ధసమయములో మనుష్యులను లేపుటకుగాను మిక్కిలిఅరుదుగా ఉపయోగించుదురు. ఆ దేశములో విడుపుకథలు స్త్రీపురుషులలో బాలురకుసామాన్యపు వినోదముగాఉండి అందరకును నవ్వులాటగాఉండును. వారుబంతులతోడను, కర్రలతోడను ఆడుకొందురు. ఆఆటలలోకొంచెము వ్యత్యాసము ఉండును.

ఆ దేశములో పురుషులును, స్త్రీలును, మరగాళ్ల పైతిరుగుదురు; బాలురు వారికాళ్ళను గాలిలో కదలించుచు వరుసలుగా భూమిపై చేతులనుఉంచి నిలఁబడుదురు. వారు రెల్లుతో గాలిపడగలను పక్షుల ఆకారమువలె తయారుచేసి గాలిలోఎగురవేయుదురు. వారిలో పురుషులుతరుచుగా ఎత్తైనస్థలములనుండి లోతుగలనీళ్ళలోదుముకుచు మల్లయుద్ధమునుచేయుదురు. వారి వినోదములలో ఉయ్యాలలుఊగుట మిక్కిలి వింతగాఉండును. లోతైనపెద్దగొయ్యినితవ్వి, అందు

లో రెండుస్తంభములనుపాతి, ఆ రెండుస్తంభములకును తాళ్ళనుకట్టి, ఉయ్యాలఊగుదురు. చెట్లుఎక్కుట లోను, పడవలు నడపుటలోను, వారు పందెములను వేయుదురు. ఆ దేశస్థులు చీట్లాడుటఎరుగరు. ఆ దేశములో ఆంగ్లేయులు పేకఆటప్రవేశపెట్టి దేశీయులను నాగరికులనుగఁజేసిరని చెప్పకూడదా?

— వివాహములు —

న్యూజీలండుదేశములో పిల్లలకు చిన్నతనమునందే ప్రధానముచేయు అలవాటుకలదు. యౌవనవంతులైనయెడల వారుస్వాయముగా భర్తలనుఎంచుకొనుటకు వారితలిదండ్రులు వారికి అధికారమిచ్చిరి. ఆ దేశములో స్త్రీలకువివాహముగాకపూర్వము విచ్చలవిడిగానుందురని పైపత్రములలో చదివితిమికదా! ఆ దేశపుస్త్రీలకు వివాహమైనపిదప, వ్యభిచారసంప

న్నురాండ్రను కఠినముగాశిక్షింతురు. వారిలో ఒక మనుష్యుఁడు ఒకపిల్లనుపెండ్లిచేసికొనవలెనను కోరిక ఉన్నయెడల, ఆపిల్లను మఱిఒకనికి ప్రధానముచేసియుండిన ఆమెస్నేహితులు, ఐకమత్యముకలుపుటకుపాటుపడెదరు. వాఁడు తరుచుగా ఆమెనుబలవంతముగా తీసుకొనిపోవును. ఒకనిభార్యను మరియొకఁడుతీసికొనిపోయిన ఆమెస్నేహపక్షమువారు దంపతులదర్శనమును చేయుదురు. స్నేహపక్షమువారు అట్లుదర్శనమునకు వచ్చినపిమ్మట ఆమెకుమరియొక బాహుయుద్ధము సమకూరునుకాఁబోలని ఆమెపతివారినిప్రశ్నించి విందుచేయును. అటుపిమ్మట ఆనూతనవరుడు ఆమెతో నెమ్మదిగా కలహములులేకుండ జీవించుటకు ఉత్తరవీయఁబడును. వారిలో వివాహశుభకార్యము సాధారణముగాజరుగుచుండును. మనదేశమునకువలెనే వారికి నృత్యగీతవాయిద్యఘోషములు వివాహమునకు అవసరములేదు. భార్య ఆమెనియమితభర్త కుటీరమునకు ఒకపర్యాయమువెళ్లిన వివాహముముగియును. ఆదేశస్థులు భార్యయందు ద్రోహముకని పట్టినయెడల కఠిన

ముగాశిక్షించుట, వివాహచ్ఛేదమును చేయుటయును కలదు. ఒకపర్యాయము తమభార్యలు ఇంటనుండి బైటకు ఏపనిమీదనైన పోయినయెడలవివాహచ్ఛేదమునుచేసినవారివలె వారితో భర్తలు దెబ్బలాడుదురు. వితంతువులు మృతిపొందిన తమభర్తలఎముకలు భూమిపాలు అగునరకును తిరిగి వివాహమును చేసికొనుటకు అంగీకరింపఁబడరు. ఆదేశములోప్రముఖులు, స్వేచ్ఛాప్రజలును, అనేకభార్యలనుపొందుటకు అంగీకరింపఁబడుదురు. (అనఁగావారు వారిఇష్టప్రకారముగా ఎంతమందిస్త్రీలనైనను వివాహముచేసికొనవచ్చును.) అట్టివారికి తొలుతపుట్టిన పిల్ల తల్లి పెద్దభార్యగాయుండి మిగిలినవారుఅందరును బానిసలకన్నకొంచెము మేలుగాఉందురు. ప్రతిభార్యకును దానిస్వంతగృహమొకటిఉండును. ఆదేశములో ఒకనికి కొందరు భార్యలుఉండినయెడల ఆధిక్యతకును, మర్యాదకును లక్షణమైయుండెను. అనేకభార్యలుండుట వలన ఓర్వలేనితనము, విరోధము, గృహసంబంధమైనదుర్దశ, తరుచుగాపుట్టుచుండును. వారిలో పెద్ద

భార్యలు చిన్నవారినిచూచి అసూయపడుట లోకవిరుద్ధముకాదు.

— జననకార్యవిశేషములు —

న్యూజీలండుదేశములో ప్రముఖునకు కుమారుఁడుపుట్టిన వానిబంధువులును, స్నేహితులును, ఆపిల్లవానితల్లిదండ్రులఒడిలో బహుమానములను కుమ్మరించి ఉత్సవమును మిక్కిలిఉల్లాసముతో జరిగింతురు. చంటిబిడ్డ గర్భములోఉన్నప్పుడు వారిలోముఖ్యమైన గురువు లోపలిపిండముయొక్క స్త్రీపురుషభేదమును కనుఁగొనుటకు, నియోగింపఁబడును. ఆగురువు మగశిశువుపుట్టునని నిర్ధారణచేసిన, ఆశిశువు ఆఁడుదైన, ఆగురువునకు శత్రువైన భగవంతునివలన శిశువునకు స్త్రీపురుషభేదము, మార్పఁబడెనని తలచెదరు. ఆదేశమునందు శిశువుపుట్టినవెంటనే వేసవికాలమున సముద్రమునందును శీతకాలమున మంచినీళ్ళయందును స్నా

నము చేయింతురు. శిశువుపుట్టిన ఎనిమిదవదినమున క్రొత్తదుస్తులనుధరించి చక్కని పట్టుసంబంధమైన ఎల్లిగసెనారచాఁపపైని శిశుసహితము తలిదండ్రులుగూరుచుందురు. ఆపిల్లవానితల పక్షిఈఁకలతో అలంకరించి, ఆభరణములను మెడచుట్టునుఅలంకరింతురు. పిమ్మట ఆతనిని ఉత్సవముతో దగ్గరనున్న చెరువుగట్టునకు వానిగురువుయొద్దకు తీసికొనిపోవుదురు. ఆగురువుశిశువును బాహువులలోఉంచుకొని, ప్రార్థన గొణగుకొనుచు కొన్నిఆకులను నదిలోముంచి తీసుకొనివచ్చి శిశువుపై చిలుకరించును. వారుచేసెడిప్రార్థనఏమనగా; మృతిఁబొందిన ప్రముఖులలో ప్రసిద్ధికెక్కిన శూరునివలెగావలయుననియు, ఆతని యుద్ధపుఅరపు వానిశత్రువులగుండెలకు భీతికలుగఁజేయునట్లుండుగాక! అనియునుకోరుదురు. ఇట్లుజరిగినపిమ్మట మరియొకపర్యాయము ఆశిశువును నదిలోస్నానముచేయించిన ఆకార్యము ముగిసినదగును. మనదేశమునకువలె అచ్చటపసిపిల్లలను ఎత్తుకొనరు. వారు ఆపిల్లలనువీఁపుపై మోసికొనిపోవుదురు. ఆఁడుశిశుహత్య ఆదేశములోఅంతట

నువ్యాపించియుండెను. అనేకభార్యలుగలవారియింటిలో కొన్నివేళలయందు ఆఁడపిల్లలవలన శిశుహత్యలుపుట్టుచుండును. మగపిల్లలు వంశముకొరకు దెబ్బలాడుటకు రక్షింపఁబడుదురు; కాని, వారిని ఆఁడుశిశువులకువలె చంపివేయరు.

వ్యాధులు వాటి నివారణములు.

ఆదేశస్థులు చాలాభాగము ఉష్ణముచేతను, క్షయరోగముచేతను, మిక్కిలిబాధపడుదురు. వారు చాలనిబట్టలను తొడుగుకొనుటచేతను, ఈరోగములు వచ్చుచుండును. ఒక్కొక్కప్పుడు వారికిరోగము అవ్యవధిగావచ్చుచుండును. వారిశరీరములో పిశాచములు నివసించి జీవములను కోరుకుచుండుటచేత రోగము అంతఅవ్యవధిగావచ్చునని వారియుద్దేశము. ఒక మనిషి జబ్బుగాఉన్నప్పుడు గురువురోగకారణమును

అడుగుటకుగానిరోగమును బాగుచేయుటకుగానివచ్చును. రోగపీడితుఁడు ఒకమనిషిచే చిల్లంగిపెట్టఁబడినటుల తలచుచుండును. గురువు వానిరోగముయొక్క అంత్యమును నిశ్చలమనస్సుతో భగవంతుని వేఁడుకొనుచుండును. ఆ భగవంతుని అడుగుటలో అనేక మార్గములుఉన్నవి. వాటిలోనొకటి అడవి మొక్కలయొక్క చిన్నవేరుముక్కను భూమిలోనుండి ఊడఁదీయుట! ఆవేరుభూమిలోనుండిసులువుగావచ్చిన ఎడల ఆరోగిస్వస్థతఁజెందునని నిరీక్షించియుందురు; ఒక వేళ ఆవేరుభూమిలోనుండి బైటకుసులువుగరానిఎడల ఆరోగికిచావు తటస్థించునని భయపడెదరు. రోగము ఒకవేళకఠినముగా ఉన్నప్పుడు ఆరోగిని అడవిలోనికి తీసికొనిపోయి గురువుతప్ప తక్కినవారుఎవ్వరును ప్రవేశింపని గుడిసెలోవిడిచివత్తురు. రోగులకు కొన్నివేళలయందుఆహారము నుక్రియుగనీయక ఆతనిశరీరములో ఉన్నదుష్టఆత్మకు ఆహారములేకుండచేయుటకు ప్రయత్నించెదరుగాని అట్లుచేయుటతరుచుగా రోగపీడితుఁడు చనిపోవుటకుకారణమైయుండెను. వారిగురువులుమం

త్రములవలన దుష్టజీవములను తొలఁగించుటకు బహిరంగముగా ప్రయత్నింతురు. ఆదేశములో రోగులను ఒకభాగమునుండి మఱియొకభాగమునకు తీసికొనిపోవుదురు. అందువలన కొన్నిరోగములకు శీతోష్ణస్థితి మారి దుష్టజీవములయొక్క శక్తిని తొలగించుటకు పూజ్యమైనచికిత్స ఇదియేఅని చెప్పుచు అట్లుచేయుదురు. రోగిశరీరముపై బరువైనరాళ్లసంచులుగాని, వున్నెసంచులుగాని బడవేయుదురు. అట్లుచేయుటవలన ఆసంచులబరువుచే దుష్టజీవములు నశించిపోయి రోగమును మానునని వారిఉద్దేశము; కాని, ఈచికిత్స కొన్నివేళలయందు ప్రాణాపాయముగానుండును. వారుకురుపులు, గాయములు, మొదలగు బయటివ్యాధుల నివారణకొరకు తగుచికిత్సలు చేయుదురేగాని, మంత్రములలోను, ప్రార్థనలలోను ఇందువిషయమై ఆమనుష్యులకు నమ్మకములేదు.

చూచితిరా! ఆదేశస్థులరోగనివారణ చికిత్సలు! మనదేశమందలి స్త్రీపురుషులకుగాని, బాలురకుగాని, ఏదైనఒకరోగమువచ్చిన ఎంతఅట్టహాసముచేయుదురు

ఎంతమందివైద్యులను పిలిపింతురు, ఎంతనెత్తిబాదుకొనెదరు, వారిదురదృష్టమును ఎంతదూఱుదురు! ఆదేశస్థులు భగవంతునిపై భారమువదలి ధైర్యముగా వారిగురువులు వారిఇష్టమువచ్చిన చికిత్సలను చేయుదురేగాని, మనకువలెనే తొందరపడరు. ధైర్యమును విడిచిపెట్టరు. దురదృష్టమును దూరరు. భగవంతునియందు వారికి భక్తిఎట్టులుండునో అట్లే వారియందుగూడ భగవంతుఁడు నిష్పక్షపాతముగా దయగా ఉండును. గనుక, మనకుఏదైన ఆపదగాని, రోగముగాని, మఱిఎట్టిఇక్కట్టులుబుట్టినను ధైర్యమునువిడువరాదు. భగవంతునినిందించరాదు. దైవభక్తిమానరాదు. మనఅంతరాత్మను ఎల్లప్పుడును భక్తిపూర్వకముగా ఉంచుట ఇహపరములకు ఉచితము; గావున, ఆపదలకు అంతగాజడియకూడదు. మనము వారిఇంక మిగిలిన ఆచారములుఎట్లుండునో పరికింతము.

మరణాచారములు.

న్యూజీలండు దేశములో బానిసలమృతకళేబరములను తగులబెట్టుటగాని గోతిలోగాని, సముద్రములోగాని త్రోసివేయుటగాని చేయుదురు. ప్రముఖులయొక్క మృతకళేబరములనుమిక్కిలిమర్యాదగాచూచెదరు. వారిలోముఖ్యులు దైవసంబంధమైన ఉత్పత్తిగలవారని అనుకొనెదరు. వారు మృతిబొందినపిదప వారిజీవములు దైవమునుకనిపెట్టుకొనిఉండి వారినిరక్షించుచుండునని తలచెదరు. ఆదేశములో వారిప్రముఖుడు మరణశయ్యపైనిఉన్నప్పుడు వానిబంధువులు ఆతని కడసారి మాటలనువినుటకు కుతూహలులై ఆమాటలకొఱకు వానిని చుట్టుకొనిఉందురు. కొంతతడవైనపిమ్మట మరణించుటకుసిద్ధముగనున్నవాడు (ఆమృతిబొందువాడు) తనఐశ్వర్యము జాడచూపి తానుమరణించునని మనమున ఆలోచించుకొని జీవనమును ఈశ్వరాధీనముచేయునని వారినమ్మకము. ప్రాణముపోయినవెంటనే ఆ

యింటిలోఉన్న వానిభార్యలును, చుట్టములునువానినిజూచి బిగ్గరగాబొబ్బలిడుచు, దుఃఖపడుదురు. వారిలో ముఖ్యులు మరణించినపుడు అతనికిస్వర్గములో హాజరగుటకు బానిసలనుకూడ చంపుదురు. వారిభార్యలు కొన్నివేళలయందు ఆత్మహత్యచేసుకొందురు. ఆదేశములో మందుతోకాల్చబడెడు ఆయుధములు తుపాకులుమొదలగునవి ప్రవేశపెట్టినప్పటినుండియు ప్రముఖులు మృతిబొందినపుడు కాల్చుచున్నారు. మరణించిన ఇరువదినాలుగుగంటలకు ఆకళేబరమును స్నానముచేయించి దుష్టజీవములను తొలగించుటకు ఎల్లగిసెలకులతో కొట్టుదురు. అటుపిమ్మట శవమునకు దుస్తులను తొడుగుదురు. సాధారణముగా మృతకళేబరము నిలువుగాఉంచబడి, కాళ్లువంచబడి, దేహమునుకూరుచున్నతీరుగఉంచి, తలపైనిఉన్నవెంట్రుకలు అన్నియును నడనెత్తినిఏకముగా జేసికట్టి పక్షిఈకలతో అలంకరించెదరు. పసుపుపచ్చనిరంగునునూనెతోకలపి మొగమునకుపూసి, శిరస్సుతప్ప తక్కినశరీరమంతయును సొగసైనచాపతో కప్పుదురు. శవమునుఈస్థి

తిలో ఉంచి వానియుద్ధపు ఆయుధములను, అదివరకు దాచిఉంచిన వానిపూర్వుల ఎముకలను, శిరస్సులను, ఆశరీరముచుట్టును ఉంచెదరు. ఆసమయమున దైవములకు కొన్నిపక్షులనుబలిఇచ్చెదరు. చాలాదూరమున ఉన్న వానివంశీయులువచ్చి చచ్చినవానిని దర్శింతురు. మృతిఁబొందిన ప్రముఖులశరీరములు దుర్వాసనకు లోనగుటఆరంభించువరకును పైనచెప్పినతీరుననే ఉంచుదురు. పిమ్మట ఆశరీరమును చాఁపలోచుట్టి దోనెతీరుగా ఉన్న పెట్టెలో వానిఆయుధములతోసహాఉంచి, అతఁడుచచ్చినగృహములో వానికి ఇష్టమైనవస్తువులనుచేర్చి పాతిపెట్టుదురు. చచ్చినవారిని ముట్టుకొనినవారు అశుభ్రముగా ఎంచబడుదురు. వారు ఎట్టిఆహారమునైనను ముట్టుకొనుటకుగాని, మనుష్యులను తాకుటకుగాని నిషేధింపబడుదురు. అట్టివారికి వారిసమీపస్థులునోరు తెరవమనిచెప్పి విశాలముగా వారునోరుతెరచినపిదప నోటిలో ఆహారమును బడవేయుదురు.

మృతిఁబొందిన వారిదగ్గరచుట్టములు శవమునుఎక్కడపూడ్చెదరో లేక తగులఁబెట్టెదరో, ఆస్థలమునకు

కొన్నివారములు గడచినపిమ్మట పగటిపూటనువచ్చి వ్యసనకరమైన కేకలతో రోదనమును చేయుదురు. వారు దుఃఖసూచకమైన ఉడుపులను నల్లనిపక్షిఈఁకలతో తయారుచేసి ధరించుకొందురు. వారిలో కొంతమంది దుఃఖపడువారు వారితలను కురుచగా కత్తిరించుకొందురు. మృతకళేబరములను భూమిలోగాని ఎత్తైనస్థలమునందుగాని ఉంచి తదనంతరము ఆశవము కుళ్ళినపిమ్మట ఎముకలను తీసి పరిశుభ్రముగా, గోకుదురు. పిమ్మట ఆఎముకలు పెట్టెలలోగాని, చాఁపలలోగాని, ఉంచిగురుపులచే రహస్యముగా చిన్నకొండలచివరనుగాని; అడవిలో గుహలలోగాని, సమాధిలోగాని, ఉంపింతురు. ఒకసంవత్సరముగడచినపిమ్మట మృతిఁబొందినవారి జ్ఞాపకార్థము విందులుజరుగుచుండును. ఆసమయములో ప్రముఖులయొక్క కపాలములను, జాగ్రత్తబెట్టిన శిరస్సులను, సమాధినుండి తీసికొనివచ్చి పువ్వులతోడను, పక్షిఈఁకలతోడను, అట్టలతోడను అలంకరించుదురు.

ఈపండుగులలో ప్రముఖులయొక్క జ్ఞాపకమునకు వారుబ్రతికిఉన్నట్టుగానే ఉపన్యాసములను ఉపన్యసింతురు; మరియును జీవించిఉన్నవారిని, మృతిఁబొందిన వారినిజూచి ఆప్రకారము నడచుకొనుమని ప్రోత్సాహపెట్టుదురు.

న్యూజీలండుదేశములో నివసించుచున్నప్రజలు ముఖ్యముగా మూడు భాగములుగా విభజింపఁబడిరి. అందులోనొక తెగ ప్రముఖులనియు, ఇంకొకరు స్వతంత్రులనియు, మరియొకరు బానిసలనియు పిలువఁబడుదురు. ఆదేశములో ప్రముఖులకుమాత్రమే ఇంటిపేర్లు గలవు. తక్కినవారికి చిన్నతనములోపెట్టినపేర్లను బ్రతికిఉన్నంతకాలమును ఉంచుకొనెదరు. ప్రముఖులకు సాధారణముగా మూడుపేర్లుఉండును. మొదటిపేరు వారితల్లులచే పెట్టబడును. ఆపేర్లేవారలకుముద్దుపేర్లు. తరువాత వాటిపైనిఇంకొకపేరును గురువులు చేర్చిపెట్టుదురు. అదియే ప్రాముఖ్యమునుదాల్చును. ఆపేరులే వారికుటుంబములోఉన్న గృహనామములనఁబడును. గురువులయొక్కయు, ప్రముఖులయొక్కయుపేర్లు సాధా

రణముగా కలసియేఉండును. వారికిపారమార్థికమైనట్టియు, ప్రాపంచకమైనట్టియు, బలముకలదు; ఆదేశములో వారిప్రముఖులఉద్దేశములను తక్కినవారిఊహలకంటె అధికగౌరవముతో నమ్ముదురు. ప్రముఖునియొక్క పెద్దకుమారుని మిక్కిలిగౌరవముగా జూచెదరు. ఆతనికి వానిశత్రువులపై చల్లార్పగూడనిద్వేషమును, ఎట్లువంచనచేసి ద్రోహముచేయవలయునో అదియును త్వరలోనే ఉపదేశింతురు. అతఁడు త్వరలోనే యుద్ధనాట్యమును, యుద్ధపుఅరపులను యుద్ధములోచేయు అభినయములను అభ్యసించును.

పాఠకులారా! ఆదేశమరణాచారములను ఆలకించితిరా? మృతకళేబరమునకు అలంకారములను గూర్చి ఆలోచించితిరా? మనదేశములో సువాసినిలు మరణించినప్పుడు మొకమునకు పసుపునుపూసి, పెద్దకుంకమబొట్టుపెట్టిఅలంకరించిశవమునుఎట్లుశుభ్రపరతురో అట్లేఅచ్చట ప్రముఖుల మృతకళేబరములకును గూడ జేయుదురు. వారిని దహనపర్చుఅలవాటులేదు. కొంతకాలమైనపిదప ఆశరీరము మంటిలోగలసిపోవును

అప్పుడు ఆకళేబరముయొక్క శిరస్సును, ఎముకలను బైటకుతీసి సమాధిలో పెట్టుదురు. అచ్చట బానిసల అవస్థ నవలోకించితిరా? వారికి బ్రతికిఉన్ననుకష్టమే. చచ్చిననుకష్టమే. పాపము! వారుచచ్చినఎడల ఏసము ద్రమునకో, ఏగోతిలోనో త్రోసివేయుదురఁట. అన్నిటి కంటెను మరియొకవింత; ప్రముఖుఁడు మరణించినవెం టనే ఒకబానిసనుకూడ బలవంతముగాచంపుదురఁట! "అయ్యో! బ్రతికిఉండగా ప్రాణములను పోగొట్టు కొనవలసినఅవస్థను మాకేలనిర్మించితివి? హా! భగవం తుఁడా? మమ్ములను బానిసలుగ నేలపుట్టించితివి? సర్వమును తెలిసిననీకు మాఅవస్థనెటుల విన్నవించు కొందుము." అని వారుఊరక విలపించుచుందురఁట! మనదేశములో ఎంతబానిసపందనైన బ్రతికిఉండగా ప్రాణములనుతీయుదురా? "స్వర్గమునకుపోయిననుసవతి పోరుతప్పదు." అనుసామెత అచ్చటసార్థకమగుచున్నది ఆదేశములో బానిసలకు చచ్చినకూడ సేవకవృత్తితప్ప కున్నది. బానిసలభార్యలుకూడ తమభర్తలుపోయిన వెంటనే ఆత్మహత్యను చేసుకొందురట! ఆహా! ఆచా

రములును, పద్ధతులును ఆయాప్రజలినాగరికత ననుస రించిఉండునని మీరు ఊహించుకొనవలెను?

మారిస్ న్యూజీలండుదేశమునకు వచ్చినప్పుడు అందరును స్వతంత్రులై ఆఁడువారును, మగవారును కూడ యజమానులవలెఉండిరి. అప్పుడు ధనవంతు లును, ధనహీనులునుకూడలేరు. ప్రజలు అందరును స్త్రీపురుషబేధములేక సభలలో వారిఉద్దేశములను వెల్లడిచేయు అధికారమును సమానముగాకలిగిఉండిరి. మంచిప్రసంగికులు తరుచుగా గొప్పఅధికారమును కలిగిఉండిరి. కొంతమంది నోరులేనివారు మాత్రమే తాబేదారులై ఉండిరి.

న్యూజీలండుదేశములో యుద్ధములోపట్టుకొనఁ బడిన మనుష్యులయొక్క పిల్లలును, భార్యలును, వారికి దిగుచున్నసంతతి వారునుకూడ సర్వకాలమును బాని సలనఁబడుదురు. ఒకస్వతంత్రునకు బానిసపడుచువలన జన్మించినపిల్లలు వారితల్లులను అనుసరించియేఉందురు గాని బానిసవానికి పుట్టినపిల్లలుమాత్రము బానిసలు కారు. బానిసలకు వారియజకమానులయొక్క మాటయే

శాసనము వానిమాటలను మన్నింపకపోయిన బాని
సలకు చావుసిద్ధించును. బానిసలు ఒకవేళ తప్పించు
కొనిపోవుటకుప్రయత్నించిన చావుసిద్ధించును. ప్రము
ఖులయొక్క కఠినవాక్యములు బానిసలను నొప్పింపజా
లవుకాని బానిసలనేరములు ప్రముఖులకు నొప్పినికలు
గజేయుచుండును. బానిసలను సాధారణముగామిక్కిలి
దయతో కాపాడుదురు. వారికి వారియజమానులు
ఏమిభుజించిరో వేరుపాత్రలైనప్పటికిని దానినేవారు
గూడభుజించి వారిప్రముఖుల వినోదములన్నిటిలోను
భాగమునుతీసికొని గుడిసెలలో శయనింతురు. ఆబాని
సలు వంటవండుటకును, నీళ్లుతెచ్చుటకును కఱ్ఱల
ను గొడ్డలిమొదలగువానితో నరకుటకును నియోగిం
పఁబడుదురు. వారికి సామాన్యముగాపచ్చబొట్లను వేయిం
చుకొనుటమామూలుఅసంపూర్ణముగనున్నప్పటికినిపవై
నబాహ్యమైనచిహ్నములను వారుగురుతులుగవేసుకొం
దురు. ప్రముఖులు మరణించినపుడుపరలోకమునహాజర
గుటకుబానిసలనుచంపుదురు. ఆదేశస్థులుతరుచుగా బా
నిసలనుచంపిభుజింతురు. కొన్నివేళలయందు స్త్రీలుఅవ

మానకరమైనవిశేషములనుచేసినపుడు వారియజమాను
లు బానిసలయందుమిక్కిలి దుర్మార్గముగా ప్రవర్తిం
తురు. రోగమువచ్చినప్పుడు బానిసలు ప్రముఖులవలెనే
జాగ్రత్తగాఉండకరోగమువిషయమై మిక్కిలి అశ్రద్ధ
గాఉందురు. వారుమరణించినపిదప వారిశవములను తృ
ణీకారభావముతో చూచెదరు. మారీస్‌జాతిలో బాని
సలను సంపాదించుకొరకు కొన్నివేళలయందుయుద్ధము
పుట్టును. ఇప్పుడు ఆదేశములో బానిసతనముఇంగ్లేయ
ప్రభుత్వముచే తీసివేయఁబడెను; కాని, వారిలో య
జమానులనుకనిపెట్టుకొనియున్నవారలు పూర్వము ఎవ
రినికనిపెట్టుకొనిఉండిరో వారితెగవారితోగూడస్వతం
త్రులై జీవించుచుండిరి.

మారీస్‌లో చాలామంది సముద్రతీరమున నివ
సించి చేఁపలనుపట్టుకొని జీవించుచుందురు. వారుచేఁప
లను పట్టువలలుకొన్ని, కొన్నివేల అడుగులపొడవువర
కునుఉండును. వారితెగలలో ప్రతివారును చేఁపలను
పట్టుకొనువలలను అల్లుటకు సమర్థులైయుందురు
వారుపట్టినచేఁపలనుఅన్నిటిని మొత్తముగాపంచుకొనె

దరు. చేఁపలను సముద్రపునీటిలో నానఁబెట్టి ఉప్పు చేయుదురు. వాటిని కాల్చియు, ఎండబెట్టియు కూడ జాగ్రత్తపెట్టుదురు. ఇదివరకు ఉదహరించినట్టుగానే మావోరీస్ కు వరిపంట తెలియనిదిగా ఉండెను. వారికి మన దేశమునందు ఉన్నట్టు నాగళ్లుగాని, భూమిని దున్ని విత్తనములను చల్లిన పిమ్మట ఆ భూమిని చదును చేసెడి లొల్లలుగాని లేవు. ఆ తెగలలో కొన్ని భాగముల వారికి చిన్న చిన్న తోఁట భూములు వ్యవసాయముకు మాత్రం ఉన్నవి. వాటిలో వేరుదుంపలను, మఱికొన్ని దినుసులను సాగుబడి చేయుదురు. వారిలో ప్రతిమనుష్యుఁడును వాని స్వంత గృహమొకటి కట్టుకొని, స్వంత పనిముట్లను తయారు చేసుకొనును. అందరకును చిత్తరువులు వ్రాయుటలోను, విగ్రహాదులను చెక్కు శిల్పవిద్యలోను, నాగరికత గాని అభిరుచి ఉండెను. వారి పనిముట్లు వస్తువులు తరుచుగా పోగరుపనితో అలంకరింపఁబడినవై ఉండును పెద్దమ్రానులను పడవలను గుల్ల చేయుదురుగాని పని కష్టసాధ్యముగ ఉండును. ఆ దేశములో స్త్రీలు చాఁపలను అల్లుదురు.

యుద్ధములు.

కెప్టెన్ కుక్కు (Captain cook) అనునొక ఆంగ్లేయమహాపురుషుఁడు మొదమ న్యూజీలండు దేశమునకుపోయి చూచినప్పుడు మావోరీస్ తెగవారు అందరును పెద్దగ్రామములలో నివసించుచుండుట చూచెను. ఆ దేశములో మందుగుండుతో కాల్చు ఆయుధములను ప్రవేశపెట్టిన తరువాత కొంతకాలము వరకు కు దేశము గొప్పయుద్ధభూమివలె ఉండెను. ఆ దేశములో ఆంగ్లేయుల పరిపాలనము వచ్చినప్పటినుండియు అక్కడ ఏవిధమైన అంతఃకలహములును లేవు. ఆ దేశములో వివాదలుగల జిల్లాలలో భూములు, తనవని వాదించుటయు, చేఁపలను పట్టుకొనుట, ఎలుకలను, పందులను చంపుటయును; ప్రజలను శపించుట లేక చిల్లంగి పెట్టుటయు, ఖూనీలను చేయుటయు, స్వకీయమైన అపాయములును, వంశపారంపర్యమైన వైరములును యుద్ధమునకు ముఖ్యమగు కారణములై ఉండెను.

న్యూజీలండుదేశములో ప్రముఖులయొక్క తొలికృత్యమేమనఁగా వారి ద్వేషమును తీర్చుకొనుటయే.

ఆ దేశములో నేలయును, ఆడువారలును, జగడమునకు గొప్ప కారణములు. మారిస్ యుద్ధము చేయుటకంటె మధ్యవర్తులవలన కలహములను తీర్మానించుకొనుటకు ఏర్పరచుకొనిగాని, అటులసాగలేదు.

వారు యుద్ధములకు అత్యాతురతతో ప్రవేశించునపుడు మిక్కిలి జాగరూకులై ఉండి శత్రువులను నాశనము చేయుటకును వశపచుకొనుటకును ప్రయత్నించి యుద్ధము చేయుదురేగాని జయించుటకు కాదు. ప్రతిఅపరాధమునకు ప్రతిఫలముగా ప్రాణసంహారము చేయఁబడును. వారుహత్యలను చేసినయెడల ప్రతిఫలముగా తిరిగిప్రాణమును బలివేయుదురేగాని ఇతరమేదియును అంగీకరింపరు.

వారు ఒకపటాలమును యుద్ధభూమికి తీసికొనిపోవునప్పుడు దండయాత్ర జయప్రదముగాని రూపింపఁబడునో లేదో అని భవిష్యత్తును తెలిసికొనుటకు జ్యో

తిష్కులను సలహాఅడుగుదురు. అందులకు ప్రత్యుత్తరము అనేకవిధములుగా వారిజ్యోతిష్కులగు గురువులుచెప్పుదురు. కొన్ని వేళలయందు జగడమాడువారి చర్యను తెలియజేయుటకు కర్రలను భూమిపైఁదోపి వాటిపైని గురువులుకొన్ని కార్యములను నెరవేర్చెదురు. పిమ్మట వేల్పులకును, పటాలములోఉన్న సిపాయీలకును, సహపంక్తిభోజనము చేయుదురు. అటుపిమ్మట గురువులును, తక్కినవారునుకలసి తొలుతకర్రలను దోపిన స్థలమునకు తిరిగి వెళ్ళుదురు.

ఆకర్రలుశత్రువులు నేలపైఁబరనిదురు. తెలియజేసినయెడల భగవంతుఁడు జయముకలుగజేయునని అనుకొందురు; వేరువిధముగానున్న అపజయము తప్పక కలుగును. యోధవరులను ప్రోత్సహించుటకు ప్రముఖులు ప్రేరేపణమైన ఉపన్యాసములను ఉపన్యసింతురు. వారు యుద్ధమునకుపోవునప్పుడు అనేకమైన ఆఁడువారలును, బానిసలను, భోజనసామగ్రిని మోయుటకు పటాలముతోఁగూట దీసికొనిరాబడుదురు. ఆప్రముఖులు అప్పుడు చేయుప్రసంగములలో ప్రతి విషయమును

వారి కోపావేశమునకు తగినట్లుగా ఉంచుచు పటాలములయొక్క పూర్వపు ఆధిక్యమును, దైవములసామర్థ్యమును, వారిపూర్వులయొక్క శౌర్యమును, వారితండ్రులయొక్క రక్తము పూర్వము ఎట్లుప్రవహించెనో—ఇప్పటివరకును ఆపగతీరకుండ సూచనలను చేయుదురు. ఉపన్యాసకులు వారికి ఉద్రేకమును కలుగజేసెడి విన్నపములను ఆరంభించి యుద్ధపక్షములవారు వారిచాఁపలను దూరముగాపారవేసి వారిశరీరములకు ఎఱ్ఱమన్నుగాని, బొగ్గునుగాని పూసికొని నిడుపగువారి తలవెంట్రుకలను మొత్తముగాజేసిపురిబెట్టి, పక్షిఈఁకలతో శృంగారించుకొని, యుద్ధనాట్యమువలన ఉత్కృష్టమైన శౌర్యమునకు వారి రక్తము పురికొల్పుదురు.

యుద్ధనాట్యము.

పటాలమంతయును వరుసలుగాపర్పడి కూరుచున్నతీరుననే దిగువను గూరుచుందురు. వారినాయకునిచే అకస్మాత్తుగా సాంకేతనము ఇయ్యబడినప్పుడు అందరును ఒకచేతను ఆయుధములనుధరించి బయలుదేరుదురు. పూర్వము తుపాకులకుబదులుగా దుడ్డుకర్రలు ఉపయోగింపబడుచుండెనుగాని తుపాకులుమొదలగు ఆయుధములు వెలువడినప్పటినుండియు వాటినే ఉపయోగించుచుండిరి. రమారమివేయిమంది సిపాయీలుగల పటాలముయొక్క కవాతు క్రమానుసారమేమనఁగా! ప్రతిసిపాయియును ఆతనివెనుకకాలును శరీరమునకు వెలుపలిప్రక్కకును, ఎడమకాలును దాపలికిని ఎత్తుదురు. పిమ్మట మెరుపుతళతళలాడునట్లుగా ప్రతివారును భూమిపైనుండి రెండుఅడుగులఎత్తు వదాటిఁ వారిచేతనుఉన్న ఆయుధములతో గాలిని పట్టుకొందురేమో అనునట్లుగ ఆయుధములను ఆడించు

చు, విశేషనిట్టూర్పులతో పెద్దపల్లవినిబొబ్బలిడుచు, యుద్ధనాట్నమును తుదముట్టింతురు. ఈనాట్యమునోళ్లు తెరచుచు,వికారము చేయఁబడిన ముఖములతోడను, వెలుపలికివ్రేలాడుచున్న నాలుకలతోడను, నిలకడగా లేనినేత్రములతోడను, అనుసరింపఁబడిఉండును. యుద్ధనాట్యమునుచేయువారికి ప్రతిమాంసపుకండయునువణకును నాట్యమాడెడివారి ఎదుటనుదిగంబరులగు ముసలిఆఁడువాండ్రు ఎర్రమట్టినిపూసుకొని నాయకులుగా ప్రవర్తింతురు.

యుద్ధము చేయు ఉభయపటాలములలో సిపాయీలు వారిసాహసమును ప్రేరేపించుచువారిశరీరములపై ఉన్నబట్టలను విసరివేయుదురు.

యోధవరులుఅత్యాతురతతోప్రవేశించి,శత్రువులబారులోప్రతివానిని పేరుబెట్టిఒకరినొకరుప్రత్యేకముగపరచుకొని కయ్యమునకు కాలుదువ్వుదురు. ద్వంద్వయుద్ధము చేయువారిలో దూషించెడు గుణవాచకములును, అవమానకరమైన వైఖరులును, కలసిఉండును. ఉభయపక్షములవారునుకోపముతో వెర్రిఎత్తినటుదుస్స్వ

భావమగు ద్వేషముతో వారియొక్క బల్లెములను విసరివేసి వెర్రిగాచొరఁబడి బొబ్బరింతలతో బిగ్గరగా కేకలువేయుచు, ప్రాణహానికరమైన యుద్ధములో మల్లయుద్ధము చేయుటకుకూడ ప్రయత్నించెదరు. ప్రతియోధుఁడును వానిశత్రువును ఎంచుకొని యుద్ధముచేయునప్పుడు, మిక్కిలిశౌర్యము కన్పఱచును.

ఈద్వంద యుద్ధములోఒకపక్షమువారుత్రోవనుఇచ్చినఒకనిమషమునకు రెండవపక్షమువారు పారిపోవుటకు ప్రయత్నించెదరు; వారుఅట్టి ప్రయత్నములోఉండగా జయించినవారు బొబ్బలువేయుచు వారినివెంటదరుమువరకును వారియుద్ధము అంతమొందదు. మొదటివానిని (నాయకుని) చంపినపటాలము మిక్కిలిసామర్థ్యముతో బిగ్గరైన బొబ్బరింతలను, పెట్టును.

యుద్ధములో జయమునొందినవారు కొంతవరకు ఓడిపోయినవారిని వెంబడించినపిమ్మట వారిజయోత్సాహమును ఆనందించుటకు యుద్ధభూమికి మరలవత్తురు. వారుమొట్టమొదట యుద్ధవీరులుఎక్కడపడిరో, అక్కడవారిఈటెలతో గురుతులనుపెట్టి వారిస్వంతపటాల

ములో మృతినొందినవీరులను మిక్కిలి గౌరవముగా శ్లాఘింతురు. విజయములలో గాయములు తగిలినవీరులను యుద్ధభూమినుండి కర్రలతో కట్టిన పల్లకీలతో మిక్కిలి దయగా మోసికొనిపోవుదురు. చచ్చినశత్రువులను పచనముచేసి భక్షింతురు; కాని, తొలుత చచ్చినవానిని వేల్పులకొరకు ప్రక్కగా ఉంచుదురు; దానినే వారు దేవార్పితమైన మత్స్యమని అందురు. శత్రుపటాలములో గాయములుతగిలినవారిని మిక్కిలిఅవమానపరచి చంపుదురు. వారిలో ప్రాణహానికరమైనదెబ్బను ప్రముఖులకుతగిలినచో ముందు చొర్రిచేపయొక్క పండ్లను కోయబడిన రంపములతో సున్నితమైనభాగములుగ చీల్చబడిగాయములతోఉండగానే చిత్రహింసచేయుదురు; లేదా, వారిశరీరములకు దంతమాంసముల అధికకాంతిని ప్రయోగించుటవలనగాని, జీవములతో ఉండగాగాని, పచనముచేయుదురు. అట్టియుద్ధము సామాన్యముగా యుద్ధకాలమును తుదముట్టించును. శత్రువులలోబానిసతనము నుండిగాని, మరణమునుండిగాని తప్పించు

కొనినఎడల అడవులలోగాని, కొండలలోగాని, చొరగూడని ప్రాకారములకు పారిపోవుదురు. యుద్ధముచేయు ఉభయపక్షములవారును వారిస్త్రీలను ఇంటివద్దనే దిగవిడచెదరు. ఆస్త్రీలు విజయముకలిగినవారిని ఎదురుగావచ్చి అత్యాతురతతో కలసికొందురు. వారిలో వారికి సంబంధించిన బంధువులుగాని, భర్తలుగాని, చనిపోయినపుడు బానిసలను వధింతురు.

వారు ప్రముఖుల శిరస్సులను క్షయము కాకుండ మస్తిష్కములు, నాలుక, కండ్లు, మొదలైనవి మరుగునీళ్లలోబడవేసి గాలికిని, ఎండకును, ధూమమునకును బయలుపరచి జాగ్రత్తగా దాచిపెట్టుదురు. క్రూరమైన శత్రువులయొక్క శిరస్సులను అవమానపరచుటకు వారిఇంటి ఆవరణముచుట్టును పాతిపెట్టుదురు. వారిప్రముఖులు శత్రువులయొక్క మొండెములేని శిరస్సులనుజూచి, "నీకు పారిపోవలెననిఉన్నదా? పారిపోగలవా? పారిపోయినఎడల మాసంఘము తిరిగి నిన్నుదీసికొనివచ్చును; అప్పుడు నిన్నుపచనముచేసి నానోటికి ఆహారముగ వేయబడును. నీతండ్రి

ఎక్కడ? అతను పచనముచేయఁబడెను. నీఅన్నదమ్ములుఎక్కడ? వారుభక్షింపఁబడిరి. నీభార్యఎక్కడ? అదుగో! అక్కడకూరుచున్నది. నీపిల్లలుఎక్కడ? ఇరుగో! ఇటుచూడుము. వారివీఁపులపై బరువులతో బానిసలవలె ఆహారమునుమోయుచు ఇక్కడనేఉండిరి." అనివాటితో ముచ్చటించెదరట!

పాస్ (Paws) లేక కందకములచే బలపరుపఁబడిన శిబిరములు:— వారిదుర్గములు నదులఒడ్డునను, సరస్సుల సరిహద్దులను, సముద్రములో ముందరికిపొడుచుకొనివచ్చుచున్న భూమియొక్క అగ్రములచివరను, అడవులలోను, కొండలలోను, ఉండెను. వారు యుద్ధముచేయుటకుముందు వారి ఆఁడువారలను, పిల్లలను, భద్రముగాఉన్న స్థలములకు పంపివేయుదురు. పాస్ (Paws) బహిరంగముగా పైఁబడితీసుకొనిపోవుటకు ఎప్పుడును ప్రయత్నింపరు.

మీరు ఎప్పుడైనను వారియుద్ధనాట్యమునుచూచితిరా? మన దేశములో యుద్ధములుఅరుదై ఉన్నప్పుడు మనము యుద్ధనాట్యమునుచూచుట ఎట్లుతటస్థించును?

న్యూజీలండుదేశములో యుద్ధనాట్యమునుగూర్చి మీరు ఊహించుకొంటిరా? మీరు ఆమనుష్యులను ఒకపర్యాయముచూచిన ఎల్లప్పుడును వారుమీకండ్లకు గట్టినట్లు కనఁబడుదురు. వారిరూపములే భీకరముగాఉండును. ఆపైని వారిభోజనపదార్థములనువిన్న మనగుండెలు భళ్లునపగులును. వారిమొగముపై పచ్చబొట్లగీటులు చూపరులకు మిక్కిలిభయమునుపుట్టించును. ఇఁక యుద్ధనాట్యమునుగూర్చి కొంచెము మనముఊహింపవలసి ఉన్నది. యుద్ధవీరులుఅందరును కొన్నివరుసలుగాఏర్పడి మొదటనిలుచుందురు. ఆపైనివారిలో నాయకుఁడు సూచనచేయునంతటిలో గొల్లుమనిఅందరును భూమిపై కూర్చున్నతీరున కూరుచుండి కుడికాలును భూమికి అరగజముపైకి ఎత్తుదురు. పిమ్మట వారిచేతనున్న ఆయుధములను తలక్రిందుగాపట్టుకొని ఎడమభుజముపై మోపునట్లు పట్టుకొందురు. తదనంతరము వారినాయకుఁడు సంజ్ఞనుచేసినతోడనే అందరును గ్రుడ్లుమిటకరించుచు, నోరుతెరచుకొని, నాలుకలనుజాచి, నాట్యమునుచేయుదురు. వారినాట్యము బహుచక్కగాఉం

డును. పాటలుకూడ ఇంపుగాఉండును మైదానముపై కవాతుగాని నాట్యమునుగాని వారు చేయునప్పుడు భూమిగజగజలాడునేమోఅని చూపరులందరకును తట్టక మానదు. వారి ధైర్యసాహసములు మిక్కిలి మోటగాఉండును. వారుమిక్కిలి ధైర్యవంతులు. వారిమగువలతెగువగూడ అసాధ్యముగాఉండును. వారిలో ఎవరినైన ఒకపర్యాయము బానిసగాదీసికొనినప్పుడు అతని పిల్లపిల్లపర్యంతరమునుకూడ బానిసలుగానే ఉండురఁట! చూచితిరా! వారిశాసనములు.

ఆదేశపుస్త్రీలును, బాలురును ఎట్లుఉండురో పోల్చుకొనిరా? పసిబిడ్డలుగూడ మిక్కిలిమోటుగాఉండురు. వారలందరును గూడ చూచుటకే భయముగా ఉందురు. వారిధైర్య, సాహస, ఉత్సాహములు వారి మొగముచూచినవెంటనే కనఁబడును. వారినిచూచిన వెంటనే మనగుండెలు అల్లల్లాడును. ఎక్కడలేనిభీతి పుట్టును. వారుఎంత కురూపులో అంతకన్న రెట్టింపుఁ అందగాండ్రనికూడ చెప్పవచ్చును. వారు పచ్చబొట్లు పొడిపించుకొను పాడుఅలవాటుచే వారిరూపములను

మాపుకొందరేగాని రూపములో మించినవారని చెప్పవచ్చును. ఆదేశములో తగుమాత్రము మనుష్యులు మాత్రమే కురూపులు ఉందురు. వారిలో మాఓస్ అనుజాతివారి కురూపములను వర్ణింపశక్యముగాక ఉండును. మారీ ఆఁడువారలు కురూపులైనప్పటికిని కొంతమందిమాత్రము మిక్కిలి తేజశ్శాలులై ప్రకాశించుచుందురు. వారి స్త్రీలయొక్కతల వెదజల్లినట్లుఉండును. వారు వారితలను సాధారణముగా ముడివేసుకొనుటగాని, కట్టుకొనుటగాని వారికిఅలవాటులేదు. తల విరియబోసికొనేఉందురు. అబ్బబ్బ! తలవిరియఁబోసికొనిన మారీస్త్రీని మనముచూచినఎడల ఎంతోవిసుఁగును జెందుదుము. అట్టిచో వారు ఎట్లుభరించుచుండిరో, ఆచీదరను! తెలియనివారివలెను, మూర్ఖులవలెను, అడవిమృగములవలెను వారుఉందురు. వారిలోకొంత మంది ఆఁడువాండ్రకు విశాలమైనవక్షమును, దీర్ఘమైన బాహువులనుకలిగి, తల విరియఁబోసికొని మొగము మాత్రము కొంచెమురూపుగాఉండును. మొత్తముపైని అట్టివారు కురూపులని చెప్పుటకు సందేహముఉం

డదు; అదీగాక, వారినిచూచిన భయముకూడపుట్టును వారు తమపిల్లలను వీఁపుపై మోసికొనిపోవునప్పుడు మనముచూచినయెడల నిస్సందేహముగా జడియగలము. మనము చిన్నపిల్లలు అల్లరిచేయునప్పుడు, "బూచి, బూచి," అని నల్లనితాఁడుగాని, బూజునుగాని, పట్టుకొని భయపించిన, వారు ఎట్లుభయపడుదురో అట్లే మనపెద్దవారలుగూడ, ఆస్త్రీలు వారిపిల్లలను మోసికొనిపోవునపుడు చూచిన, మిక్కిలిభయపడుదురు. ఆస్త్రీలలో కొందరిమొగముపై జీవకళలు లేనట్లేఉండును. అట్టివారిచింపిరిజుత్తును, కళలేనిమొగములును చూచిన అసహ్యపడనివారుఉందురా?

మూరిస్ ప్రముఖులలోగూడ మొగమునకు పచ్చబొట్లను పొడిపించుకొందురు. వారినిచూచిన మిక్కిలిఅందవికారముగా ఉందురు. ఆఁడువారలకువలెనే వారికి తలపైని జుత్తుమాత్రము జిగిబిగిగాఉండదు. వారు వర్షములుకురియుదినములలో వేయుదుస్తులు చాలాచీవరగాఉండును. మనమొకవేళ అట్టిదుస్తులను ధరించుట తటస్థించినయెడల [illegible]ల అసహ్యపడుదుము

వారి చింపిరిజుత్తు అందవికారమునకు వర్షములలోధరించు వస్త్రములుమరింతతోడై వికారముగాను మరింతచీదరగాను ఉండును.

మూరీప్రముఖులను మీరు గుర్తింపఁగలిగితిరా! వెనుకటిపత్రములనుజూచి మరియొకసారి బాగుగాఆలోచించిన వారిఆకారములు మీకన్నులకుగట్టినట్లుండును. వారుతలను విస్తారముగా పెంచుకొందురు. కంఠమునకు ఎముకలను ఆభరణములుగా అలంకరించుకొందురు. వారు బైటకుపోవునపుడు వారుచేయుముస్తాబును వర్ణించుటకు అలవిగానిదై ఉండును. మంచి అందముగా ఉందురు. వారు వారిదిగువ పెదవిక్రిందను చిన్నకిరీటమువలె పచ్చబొట్టును పొడిపించుకొందురు వారికి అదిమిక్కిలిఅందమునుఇచ్చును. వారిముఖము విశాలముగాను, కళగలదిగానుఉండును. వారు కొన్ని పక్షి ఈఁకలను చిక్కగా చెదరఉన్నతలను ఏకముగా జేసి అందులోవాటిని నిలువుగాదోపుకొందురు. అట్లు చేయుటవలన వారికికొంచెమందముగాకూడ ఉండును. చదువరులారా! ఇప్పుడైనను వారినిగుర్తింపగలిగితిరా?

ఇఁక వారియుద్ధప్రసంగమును అవలోకింతము. వారు మంచిదుస్తులను వేసికొని యుద్ధమునకు పోవుదురనితలఁచెదరా! అట్లు ఎంతమాత్రమును చేయరు. వారు యుద్ధమునకుఁబోవుటకుముందు ఆయుధపాణులై ఒకస్థలమున అందరును సమావేశ్యమై, వారిలో ప్రముఖుఁడు ముందునకువచ్చి యుద్ధవిషయమై బహిరంగముగా వానియోధవరులకు అందరకును ఉపన్యసించును. యుద్ధమునకు బయలుదేరినవారందరును ఏకకళశాంతులతోఉందురు. మీరు ఒకపర్యాయము వారినిగూర్చిఆలోచించిన వారిస్థితినిగ్రహింపగలరు. ఆమనుష్యులు ఆజానుబాహులై, చూచుటకుమిక్కిలి వింతగాఉందురు. వారిలో కొంతమందికిగడ్డములు ముందునకు పొడుచుకొనిఉండును. యుద్ధమునకుపోవువారిలో చాలాభాగముమిక్కిలి నల్లగాఉందురు. వారినాయకుఁడు అందరిలోనుమిక్కిలి పొడవుగాను, బలాఢ్యముగానుఉండి కుడిచేతను ఒకగొడ్డలినిధరించి, ఉత్తరీయమును ఎడమచేయి మీఁదుగా వేసికొని రౌద్రాకారమునుదాల్చి యుద్ధవిషయములను ఉపన్యసించును.

ఆనాయకుఁడుగూడ తలపైని పక్షి ఈఁకలను ఒకకుచ్చుగాకట్టి నడనెత్తినిబెట్టుకొనును. అతఁడు ఉపన్యసించునపుడు మిక్కిలి ఉగ్రాకారుఁడై కాళ్ళుచేతులను బారచాచి భీకరమగుకేకలనువేయుచు శత్రువులను పాతాళమున మర్దింపవలెనని బిగ్గరగా అరచును. అతడుఅట్లుఉపన్యసించునపుడు మిగిలినవారుఅందరును గూరుచుండి ఆతని గంభీరవాక్కులను మిక్కిలి అతురతతో ఆలకించి "యుద్ధభూమిలో ఎప్పుడుఉరుకుదుమా?" అని అందరును అత్యుత్సాహముతో ఉందురు. వారి ఉత్సాహమునకు తోడువారి నాయకునిప్రలాపములుగూడ వారిధైర్యసాహసోత్సాహములను మరింతపురికొల్పును. పాఠకులారా! ఈకథనుఇఁకచాలించి మిగిలినభాగములనుగూడ తెలిసికొందము. ముందుముందు మరింత విచిత్రముగాఉండుటకుఅభ్యంతరముఉండదు. ఆదేశస్థులవంటిభీరులు మన దేశమునందు అంతగా గానిపింపరు.

యుద్ధపడవలు.

సముద్రముపై ఓడజాత్రచేయుటకు యుద్ధపడవలు 80 అడుగులపొడవును, నాలుగుఅడుగులవెడల్పును, నాలుగుఅడుగుల లోతును గలిగిఉండి ఒకే చెట్టుయొక్క మ్రానుతో తయారుచేయఁబడును. ఒక పడవకు ప్రతిప్రక్కను ఏబది చిన్నతెడ్లు వాలిఉండి, పడవమధ్యను ముగ్గురుమనుష్యులు నిలుచుండి, వారి పాడెడిపాటలు, వారుచేసెడి చర్యలవలన పడవనడపు తెడ్లను పురికొల్పుదురు. (అనఁగా తెడ్లను జోరుగా వేయుదురు.) వారికి సుందరముగా పోగరుపనిచేసిన ఉగ్రమైన రాటలు పదునైదుఅడుగులయెత్తున పక్షి ఈఁకలతో రంగువేసినవియు, ఎల్లిగి సెనారతో అలంకరింపఁబడిన మిక్కిలి చిన్నరాటను వారిపడవల వెనుకటి భాగములకు అలంకరింపఁబడి యుండును.

తుపానుగా ఉన్న సముద్రములపైని యుద్ధపడవలు సముద్రపుపక్షివలె పోవును. సముద్రములో ఒకపడవ బోర్లపడినప్పుడు మిగిలిన పడవలసమూహము దానిలో ఉన్న నీళ్ళనుపైకి తోడివేసి, ఆపడవను సముద్రముపై బాగా పోవుటకు వీలుగా ఉండునట్లు చేయును. వారు కలహములలో కలసికొనినప్పుడు, పోట్లాడువారు వారి ఈఁటెలను విసర్జించి పడవలను ఒకదానిపై నొకటి నడిపించి చేతులతో దెబ్బలాడుకొను మల్లయుద్ధము సంభవించును. యుద్ధపడవలయొక్క ఉద్దేశము ఏమనఁగా వాటికి ఎదుటబడిన పడవలను తలక్రిందుగా త్రోసివేసి యుద్ధవీరులను నిరాధారముగా చంపుటకు నీళ్ళలో కఠినప్రయత్నములను చేయుట! యుద్ధపడవలు ప్రసిద్ధమైన నామముతో ఘనతకెక్కినవై ఉండెను. అవి అవసరము లేనప్పుడు వాటిని నేలమీఁద ఈడ్చుకొనిపోయి మూయఁబడిన గుడిసెలలో జాగ్రత్తగా భద్రపరచుదురు.

న్యూజీలండుదేశములో తుపాకులు మొదలగు ఆయుధములను ప్రవేశపెట్టకపూర్వము మావోరీస్ అనేకమైన ఆయుధములను కలిగిఉండిరి. వారికి లోహముతో పరిచయము లేకపోవుటచేత వారి ఆయుధములు కఱ్ఱతోను, గట్టిరాళ్ళతోను చేయబడుచుండెను. వారు

నాలుగు లేక ఆరు అడుగుల పొడవుగల ఈఁటెలను, రాళ్ళను విసరుటకు ఒడిసెలనుఉపయోగింతురు. ఆవడిసెలతో ఉన్నతమైన తిన్నెలనుండి రాళ్ళనురువ్వుదురు. ఈఁటెలు నాలుగు అడుగులు మొదలు పదునాలుగు అడుగుల పొడవున కఱ్ఱతో చేయఁబడి రెండుకొనల యందును ఇనుముతో వాడిగా ఉండును. ఈఆయుధములను కొలఁదిదూరమునకు మాత్రమే విసరుదురు. వారు ధనస్సులను, బాణములను, యుద్ధములో వినియోగింపనప్పటికిని వారిలో పెద్దలు వారిశరీరమును గాపాడుకొనుటకు రొమ్మునకును, నడుమునకును ఎల్లగిసెనారతో దగ్గరగా నేయఁబడిన కవచములను ధరించుదురు. మారిస్‌లో వారిలో వారు పోరాడుటకు అనేకమైన ప్రాణాంతకమగు ఆయుధములుగలవు. వాటిలో మిక్కిలి గౌరవింపఁబడినది పదమూడు అంగుళముల పొడవులో ఉండి గట్టిరాయితో తయారు చేయఁబడిన దుడ్డుకఱ్ఱయై ఉండెను. ఆకఱ్ఱయొక్క పిడికి ఎల్లగిసెనారను చుట్టుటకు ఒకకన్నమును చేసి, ఆకన్నములో ఎల్లగిసెనారను దూర్చి, దానిని చేతి

మణికట్టుచుట్టును మెలిపెట్టుకొందురు. జగడములో శత్రువులయొక్క జుత్తును ఎడమచేయితో పట్టుకొని, తలపైని దానితో ఒకదెబ్బ కొట్టుదురు. ఆదెబ్బవారికి చావును కలుగజేయును. వారి ఆయుధములలో మరియొకటిఫిడెలుమాదిరిగా ఉండును. దానిని కఱ్ఱతో చేయుదురు. వారికి ఆయుధములలో చిన్నగొడ్డలి మిక్కిలిఇష్టమైన ఆయుధము. దానియొక్క పిడి కఱ్ఱతో చేయఁబడి మిగిలినదంతయును గట్టిరాయితో చేయుదురు. ఆదేశస్థులు ఆచిన్నగొడ్డళ్ళను, కఱ్ఱలు కొట్టుటకును, పడవలను తొలుచుటకును, ఉపయోగింతురు. వారు యుద్ధములో అయిదురకములగు మ్రానుతో తయారుచేసిన దుడ్డుకఱ్ఱలను ఉపయోగించుకొనెదరు.

నరమాంసభక్షణము.

నరమాంసభక్షణమనఁగా మనుష్యులమాంసముతినుట. కొలంబస్ Columbus) కారిబ్సు (caribs) అనఁ

గా అమెరికాహిందువులు (American Indiaus) చే నరమాంసభక్షణము కనుఁగొనఁబడి అదియొకఅలవాటుగ వాడుకలోనికివచ్చినది. వారియొక్క పేరుగూడ ఆఅలవాటుకుతగినట్టుగానే మార్చి ఉంచబడెను. ఆ దేశములో నరమాంసభక్షణము కొన్నితెగలలో మొదటనుండియు ప్రబలమైఉండెను. దానియొక్క చెడుతనము ప్రస్తుతపుదినములలో నీగ్రో (Negro) జాతిలో కొన్నితెగలకుచెందిఉన్నది. మాన్‌బటన్(Manbuttun) మానవసంబంధమైన మాంసమునుభోజనపదార్థమువలె అమ్ముదురు. ఖైదీలను సంపాదించుటకును వారినితిని వేయుటకును యుద్ధములు తరుచుగాచేయుదురు. పసిఫిక్ మహాసముద్రిలోఉన్న ద్వీపములలోఉన్నజాతులు నరమాంసభక్షణము అలవాటుచేసుకొనిరి.

ఒకానొకప్పుడు టాస్‌మాన్ (Tasman) నావికులలోఒకనిని మాఓరిన్ తినివేసిరి. పిమ్మట ఒకశతాబ్దముగడచినవెనుక కెప్టెన్‌కుక్క (Captan cook) అనునొక ఆంగ్లేయునకు పడవలసంఘముఉండెను. ఆసంఘమునుగూడ మాఓరిన్ తినివేసిరి. మాఓరిన్ సంవత్సరము

నకు ఎంతమందిని తినివేయుదురో చెప్పుటకుమిక్కిలి అసాధ్యముగాఉండును; కాని, లెక్కించినసంఖ్యమాత్రము తక్కువగాఉండదు. పూర్వము ఒకసంవత్సరమున హాంగిస్‌దండు (Hongis Army) మూడువందల మనుష్యులనుతినివేసెను; పిమ్మట కొన్నిసంవత్సరములు గడచినపిదప అరువదిమనుష్యసంబంధమైన శవములను పచనముచేసి పదిదినములలో తినివేసిరి. వారుతినెడి మనుష్యులు యుద్ధములోచనిపోయినశత్రువులై ఉండిరి. యుద్ధము అంతమొందినపిమ్మట చచ్చినశత్రువులయొక్క కళేబగములను పోగుచేసి ముక్కముక్కలుగా నరుకుదురు. ఒకపీనుఁగునుమాత్రము పవిత్రమైనయుద్ధదేవునకు జయసూచకముగా వేరుగాఉంచుదురు. ఈ కళేబరములను పచనముచేయుపొయ్యిలు రెండుపెద్దవరుసలుగా భూమిపై త్రవ్వబడి ఒకపొయ్యిలోనిమాంసమును వేల్పులకుదూరముగా ఉంచుదురు. వారుముక్కముక్కలుగా కోసినమనుష్యమాంసమును సాధారణముగా ఒకదినము పొయ్యిలపై ఉంచుదురు. తొలుత వారిప్రముఖుఁడు విందునుఆరంభించును. ఈవిందుసా

ధారణముగా యోధవరుల వచనముచేయుని కండ్లను, పుర్రెలను, కబళించుచు ఆరంభమగును. ఆవిందునకు ప్రముఖులయొక్క కుమారులు హాజరుగానున్న భాగమును స్వీకరింతురు; అటుపిమ్మట పటాలము అంతయు రక్తమయమైన చేతులతోడను, మనోవికారములచే దబ్బరలాడుచు, పాడుచును, నృత్యము చేయుచును పిచ్చియెత్తి, మాంసమును వారంతట వారు నోటిలో కుక్కుకొందురు. మనుష్యునకు శరీరములోనున్న శ్వాసకోశములు, అన్నకోశము, పేగులు, మున్నగుభాగములను విడిచిపెట్టి మిగిలిన శరీరమును అంతయుతినివేయుదురు.

ప్రముఖునియొక్క కొడుకు యుద్ధములోప్రవేశించి ఈవిందునకు హాజరుకానియెడల మానవసంబంధమైన మాంసమును ఒకగంపతో వారికిబంపుదురు. మతప్రచారకుఁడు యుద్ధముగడచిన రెండుదినములకు యుద్ధభూమికిపోయిచూచిన శుభ్రముగా మాంసమునుతీసిన మనుష్యులఎముకలును, ఎముకనడిమి గుజురువరకును విరిగినపెద్దఎముకలును, కొయ్యలపైపాతిన రక్తమయ

మైన శిరస్సులను, అతఁడు గాంచును. ఆదేశమునందు స్త్రీలను నరమాంసభక్షణమునకు నిషేధింతురు.

నరమాంసభక్షణమేల అవలంబించిరనగా వారు తినెడి మనుష్యుల తెగను వంశమునుఁ అవమానపరచుటకును, వారిని జూచిన ఇతరులకు అత్యంతభయముద్భవించుటకును మారిస్ దానిని అవలంబించిరి. వారికి ప్రత్యపకారముఁ ద్వేషము మిక్కిలి అలవడును. మారిస్ తెగలోవారినిఎవరైన మరియొకఁడు వచ్చి తినివేసిన ఆతెగవారికి అందరకును మిక్కిలి అవమానకరముగా ఉండును. అదీగాక వారిద్వేషమును సాధించిన మనుష్యులయొక్క సంబధీకులవలన వధింపఁబడినను వారికి మరింత అవమానకరముగా ఉండును. మారిస్‌యొక్క దూషణప్రసంగములు అన్నియును నరమాంసభక్షణమునకు సంబంధించియుండును. వారిలో స్త్రీపురుషులు ‘‘హా! నాచిన్నికొడుకా! నీవు తిండికొరకు కేకలువేయుచుంటివా? అదిగో? అది ఇక్కడనే నీకొరకు కాచుకొని ఉన్నది.

నాకు మిక్కిలి రుచిగలకబళము ఇదిగో ఈమాంసమే సుమా! మనశత్రువుయొక్క శరీరము నేను తీసికొని వచ్చి నీకు ఇచ్చెదను. పొటాటికాయొక్క పుర్రె నుండి మస్తిష్కము ఇప్పటివరకును తీసికొని రాకపోవుటచే నాగొంతుక ఆర్చుకపోవుచున్నది." అని పాటలను ఉత్సాహముతో పాడుదురు. నరమాంసభక్షణము యొక్క ముఖ్యోద్దేశమేమనఁగా—వారిన గాంచిన వారికి అత్యంతభయముగలుగుటయే!

వారిలో నాగరికతగల యుద్ధవీరులు యుద్ధములో సాధారణముగా దిగులుచే మరణింతురు. అట్టి వారి మృతకళేబరములను మాఓరిస్ భక్షింతురను ఊహంచేత తత్సంబంధీకులు ఆశరీరమును ముక్కముక్కలుగ కోసి పారవేయుదురు. వారి ప్రముఖులు గొప్పనరమాంసభక్షకులని జనాభిప్రాయము ఉండుటవలన మాఓరిస్ మిక్కిలి గర్వముగా ఉందురు; కాని ఇప్పుడు వారికి ఆపేరు కొంతమంది యుద్ధవీరులచే తీసివేయఁబడెను.

మాఓరిస్ మనుష్యమాంసమును భోజనమువలెఎ

ప్పుడును తినరు. ఐనప్పటికిని వారికిదానియందు మిక్కిలి అభిరుచిగలదు. మనుష్యులయొక్కమాంసము తక్కిన అన్నిజంతువులమాంసముకంటెను మంచిరుచిగా ఉండునని చెప్పుదురు. ఒకానొకసంవత్సరమున మతప్రచారకుల సభలో వారి బోధకుఁడు ',నేను మనుష్యమాంసమును భుజించితిని. అదిమిక్కిలి రుచిగాను, తియ్యగాను ఉన్నది.'! అని చెప్పెనఁట! మతబోధకుల అధికారమువలన నరమాంసభక్షణము క్రమక్రమముగా నశించిపోయెను.

భాషలు.

మాఓరిస్‌యొక్కభాష పోలీనీసియన్ (Polynesiaun). మారిస్ తెగవారును, సేన్డ్విచ్చి ద్వీపవాసులును (Sanddich Islan-dess) వారిభాషను ఒకరికొకరు గ్రహించుకొనగలరు. మాఓరిస్ అక్షరమాలలో పదునాలుగుఅక్షరములు మాత్రమే గలవు. మాఓరీభాషలోనిమాటలు అచ్చు

లతో అంతమొందును; ఒకేఅక్షరసముదాయములో (మాటలో) రెండుహల్లులుమాత్రము సంభవింపవు. న్యూజీలండు దేశములో ఆంగ్లేయులు క్రొత్తగా కాఁపురముఏర్పరుచుకొనినప్పుడుమారీభాషలోనిపదములనుకొన్నిటినివారుఉపయోగించుకొనుచుండెడివారు. మారీస్ కూడఅనేకమైన ఆంగ్లేయపదములను,వాటిఉచ్చారణలను నేర్చుకొనిరి. మారీస్ తెగ వ్రాసినగ్రంథసముదాయములేదుకాని వారికిపాటలును, చరిత్రములును కల్పితకథలును, సామెతలునుగలవు. వారి ప్రతికథావిషయమును పాటలు కలిగియుండును. ఆపాటలలో చాలాభాగము అభినయముతో వెంబడింపఁబడిఉండును. వారు యుద్ధపాటలుపాడునప్పుడు గుర్లెర్రిజేసి, బట్టలనుచింపుచు ఆయుధములనుపట్టుకొని, మనఃకల్పితమైన శత్రువులపై పిడుగుద్దులనుగుద్దుదురు. ఎగతాళిచేయుపాటలతో నాలుకముందునకు వచ్చునట్లుచేయుదురు. (వెక్కిరించుదురు.) వారిప్రలాపములు కన్నీళ్లతో వెంబడింపఁబడును. శృంగారమైనపాటలుసిగ్గుమాలినచేష్టలచేపాడుచునభినయింతురు. వారిప్రలాపము

లు మారీకావ్యములలో శ్రేష్ఠమైనపద్ధతిని కలిగిఉండును. వారు పాటలనుపాడునప్పుడు మంచిస్వరముగలవారు ఒకరుఇద్దరు పాటనుఉపక్రమింతురు. కాని, పల్లవిని అందరునుకలసిపాడుదురు. వారు పాటలనుపాడునప్పుడు విస్తారముగా రాగమునుఉపయోగింతురు. వారుపాడెడి ఆరాగాలాపములే వినువారల చెవులకు ఇంపుగాఉండి వారినికూడ ప్రోత్సాహపరచును.

శీతోష్ణాదివాయుస్థితి చెమ్మగాఉన్నప్పుడును, శీతాకాలమునందును, మారీస్ రాత్రులవేళ కథలను చెప్పుకొనుచు వారంతటవారు వినోదమునుకలుగజేసికొందురు. ఆకథలలోకొన్ని మిక్కిలిపెద్దవిగాఉండి ముగియుటకు రెండుమూడురోజులుకూడపట్టును. ఆకథల యొక్కక్రమమును, భావమును, పిల్లలయొక్కకథల పోలికనుఉండును. కట్టుకథలు పెద్దకథలవలెనేఉండి ప్రజలకుమిక్కిలి వినోదమునుకలుగజేయును. వారి కథలలో ప్రతికట్టుకథయుతరుచుగా నీతినికలిగిఉండును. మారీస్ సంఖ్యలు పది వరకుమాత్రమేఉన్నవి. పిమ్మట సంఖ్యలులేవుగాని

వారు వందలకు వేలకును కొన్ని ఏర్పాటులను చేసికొనిరి. ఏసంఖ్యఅయినను ఒకవేళ వేలకు మించినదానిని అస్పష్టముగాఏర్పరచి ‘‘బహు, అనేకమైన’’ వని చెప్పకొందురు.

మారీన్‌సాంప్రదాయములప్రకారముగా తొలుత వారి మతము అస్పష్టముగా ఉండెను. అందువలన ఆదిదేవుఁడు రంగి, యనియు, పాప అనియు పిలువఁబడుచుండెను. ఆరంగిపాపలకు ఇరువురకును ఆరుగురు పిల్లలు గలరు. ఆపిల్లలే వారికి వేల్పులు. వారు సృష్టినంతయును ఆరుభాగములుగా విభజించి ఒక్కొక్కదానికి ఒకరు వేల్పులై ఉండిరి.

వాయువు వేల్పు తప్ప మిగిలినపిల్లలు అందరును వారితల్లిదండ్రులకు విరుద్ధముగాదురాలోచనను చేయుచుండిరి. భూమి దిగువకును; మిన్నుమీఁదికినిగదాఉండెను. వారినమ్మకమునవాయువులవేల్పు తల్లిదండ్రులమాటను పెడచెవినిపెట్టి, ఆతనితోఁబుట్టువులపై యుద్ధమును ప్రకటించి తుపానులనుసుడిగాలులను, భూమిమీఁదికిఁపంపును. అప్పుడు మత్స్యదేవుఁడు

సముద్రములోనికిపారిపోవును. అన్నదేవుఁడుభూమిలోఁడాగుండును. అడవుల వేల్పు చెదరిపోవును. ప్రజల దేవుఁడు ఒక్కఁడు మాత్రమే నిలబడి ఉండును. యుద్ధపుదినమునఅన్నదేవుఁడుతోఁబుట్టువులపై ఆగ్రహపడి వారితోయుద్ధమునుచేసి వారిని భక్షించును.

ఇట్టివిపరీతమైన అన్నదమ్ములే మారీన్‌యొక్క వేల్పులు. ఆవేల్పులకు అందరకును ఆటుయా (Atua) అని సాధారణమైన పేరు గలదు. అచ్చటిమనుష్యులు వారి కోరికలప్రకారము ఆయావేల్పులను ఆహారము కొరకును, యుద్ధములో విజయముకొరకును, ప్రార్థింతురు.

పాఠకులారా! విదేశచరిత్రముయొక్క మధువును గ్రోలి ఆనందించుచుంటిరిగదా? మనదేశములో అనేకజంతువులమాంసమును చవిజూచుచుంటిరిగాని నరమాంసభక్షణము ఇంతవరకునుమనదేశమునలేదు. నరమాంసమును భక్షించువారలను మనము ‘అఘోరి’ అని పిలుతుము. మీరు ఎప్పుడైననుఅఘోరీలనుచూచితిరా ? అఘోరీ లన్నఏమో ఎరుగనివారుకూడమనదేశ

మునందు గలరు. వారునుగూడ మనుష్యులే. మనవలెనే ఉండరుగాని, దిగంబరులుగా ఉందురు. వారికి ఏది దొరకిన దానినే భక్షింతురు. మంచిచెడ్డలనునీచానీచతలను వారుపాటింపరు. వారివద్దను మనుష్యులనుచంపుఅనేక ప్రయోగములు ఉండునని దేశీయులకు మిక్కుటముగ సంశయముకలదు. ఒకకారణమువలన మనము వారి వద్దను ప్రయోగములు ఉండవచ్చునని నిశ్చయపరుప వచ్చును. అందులకు కారణము నాగరికతలేని మారుమూలలను వారు ఉండుటయే. ఇందు విషయమై మనము మనస్సున కొంచెము ఆలోచించిన అందలి నిజానిజములను బాగుగా గ్రహింపఁగలము. ఇందులకు ఒకవిధమగు చిన్నకథ చెప్పెద నాలకింపుడు.

మన హిందూదేశమునకు మన్యగ్రామములు పెక్కులుండుట మీకు తెలిసినవిషయమేకదా! మన్యప్రదేశములలో నివసించుచున్న ప్రజనుమనము చూచుటకూడ అరుదై ఉన్నదిగాని ఇప్పుడుమనము వారిని తరుచుగా జూచుచునే ఉంటిమి. అట్టిప్రదేశములు కూడ మన ఆంగ్లేయప్రభువులుపరిశుభ్రపరిచి, మిట్టప్ర

దేశములవలెనే చేసి, నాగరికతాభ్యాసములను ప్రవేశపెట్టిరి. పూర్వము మన్యప్రాంతముకు ఎప్పుడైన పోవలసివచ్చిన మనవారు ఎందులకు భయపడుచుంటిరో ఎరుఁగుదురా? మన్యప్రదేశములలో నివసించు ప్రజలు నాగరికతహీనులై మిక్కిలిమోటుగాను చూచుటకు పరమ అసహ్యముగానుండెడివారు; అదిగాక, వారిని జూచిన వారికెల్ల హృదయమున భీతికలుఁగుచుండెడిది ఎందులకో? మీరు గ్రహించుకొంటిరా? పూర్వము వలెనే ఇప్పుడు వారిని చూచిన మనము భయపడుచుంటిమా? వారు అప్పటివలెనే ఇప్పుడు ఉండిరా? వారుగూడ ఇప్పుడు నాగరికులై ప్రవర్తించుచుండిరి. అందులకు కారణము మనఆంగ్లేయప్రభుత్వమే. మన్యదేశములలో మారుమూలల నివసించుచున్నవారలుగూడ తినరానివియు, నోటఁబెట్టరానివస్తువులనుగూడ భక్షింతురు. వారుమనప్రాంతములకు వచ్చునపుడువారిని గాంచి ఎంతభయభక్తులతో సంచరింతుము. వారితో మాట్లాడుటకుమనస్సులో ఎంతభీతి ఉన్నప్పటికిని ప్రథమోత్సాహముతో ఎదుటఁబడి రెండుముక్కలు వారిని

అడుగుసరికి వారు గుడ్లెర్రఁజేసి, చేతులను కలియ గలపి గట్టిగా మాట్లాడునప్పటికి మనస్సు ఎంతకలఁత జెందునో ఆలోచించితిరా? అట్లనే ఆదేశస్థులు అందముగా ఉన్నప్పటికిని నాగరికతలేనివారు. అట్టివారినే మనము అడవిమనుష్యులని చెప్పుకొను వాడుకకూడ కలదు. వారివద్దను అనేకమైన మర్మములు ఉండును. వారు ఆమర్మమును మన ప్రాంతములకు వచ్చునపుడు విని యోగించిన అదియొకవిచిత్రముగాను, భయముగాను, కలఁతగాను మనకు ఉండును.

చదువరులారా! భగవంతుఁడెవఁడో గ్రహించుకొంటిరా? ఆయన మనయాత్మయందే ఉన్నాఁడు. మనలను ఎల్లప్పుడును ఒకకంటఁజూచుచునే ఉన్నాఁడు. మనము నిశ్చలమనస్సుతో ప్రార్థించినఁగాని, తలఁచిన గాని ఆయన మన కండ్ల కగుపడును. ఆయన మన హృదయమునందును, శరీరముపైని, అంతటను వ్యాపించి యుండెను. బుద్ధిమంతులారా! దైవమును నమ్మిన తనువులు పవిత్రమగును గదా!

మీకు చెప్పబోయెడిది ఏమనఁగా:—ఐకమత్య

ము లేనివేల్సులని మనము ఇంతకుముందు చదివితిమి. భగవంతునకు ఐకమత్యము లేకపోలేదు. ఆదేశప్రజల యోగ్యతను మీరు తెలిసికొంటిరి గనుక దాని స్వారస్యమును గ్రహించుకొనుటకు మీకే వదిలినాఁడ.

మారిస్ తెగలో వారియొక్క గొప్పప్రముఖులు మరణించిన పిమ్మట వేల్సులగుదురని వారు నమ్ముదురు. ఒక్కొక్క తెగయొక్క దేవతను కొలచి యుద్ధపుదినములలో సొమ్మసిల్లినవారి పూర్వులఆత్మలను మేలుకొలుపుచు, దుర్బలులయొక్క బాహువులకు బలమును ఇచ్చుచు, యుద్ధపుప్రజలపై ఎగురుచుందురని వారి నమ్మకము. వారి శరీరములలో ఒకజీవము ఉన్న దనిన్నీ, ఆజీవమునకు ఎప్పటికినికూడ చావులేదని వారు నమ్ముదురు. మృతిఁబొందిన జీవములకు ప్రత్యేకముగా నివాసస్థలములు రెండుగలవు. ఒకజీవము ఆకాశముపై ఉండును; రెండవప్రాణము సముద్రమునడుమను ఉండును. దానికి ద్వారము ఆద్వీపముయొక్క పెద్దరాయి గుహాగుండా వుండును. మారిస్ మృతిఁబొందిన పిదప ఈరెండుస్థలములలో ఉన్నవారి జీవములు వారిపూర్వు

లను కలసికొనుటకు ఆస్థలములను విడచి పోవునని వారు విశ్వసింతురు.

వారిప్రముఖుల మరణసమయమందు భగవంతుని సంతోషపెట్టుటకు అనేకమైన కార్యములను చేయుదురు. వారి ప్రాణములు వారిని వదలిపోవుచుండుటచే దైవము ఆప్రాణమును భరించునని వారు ఊహించి, ఆకార్యములచే భగవంతుని సంతోషపెట్టుదురు. రెండవలోకమున ప్రాణులు అన్నియును ఒకేరీతిగా జన్మములలో నివసింపవు. భూమిపైనున్న బానిసలు రాబోవు జన్మలోగూడ బానిసలుగానే ఉందురు. ఆకారణచేతనే ప్రముఖులు మృతిబొందగానే తరువాయిప్రపంచమున వారికి సేవచేయుటకు బానిసలను చంపుదురు.

మారిస్ వారి వేల్పులు ఈభూలోకమును ఎప్పుడును దర్శింపలేదని అనుకొందురు గాని దేవతలలో చేరిన వారిపూర్వుల ఆత్మలు భూలోకమును దర్శించిరని వారు నమ్ముదురు. దేవతలలో చేరిన వారిపూర్వులు సర్వసాధారణముగా బల్లులశరీరములగుండా భూలోకమును తిరిగి దర్శనము చేయుదురు. అహేతువుచేతనే

బల్లులను మిక్కిలి భయముతో పట్టుకొందురు. మారీ యుద్ధవీరులు ఈజంతువులను చూచినతోడనే అత్యంత భయముతో పారిపోవుదురు.

మారిస్ వేల్పులు వారి కోరికలను మనుష్యులకు వారి గురువులపరముగా తెలియపర్చుదురని వారు భావించుకొందురు. వారి గురువులు గొప్పకుటుంబమునకు సంబంధించినవారై ఉండిరి. వారిప్రముఖుల యొక్కయు, గురువులయొక్కయు, వ్యాపారములు వంశపారంపర్యమై తరుచుగా కలసి ఉండును. వారి గురువులు దైవమును పిలచి మాట్లాడుటకు స్వాయముగ విశేషమైన దైవస్తోత్రము చేయుదురు వారి ప్రార్థనలు ఎవ్వరికిని తెలియవుగాని మతాచారసంబంధమైన క్రమమును వారి స్వభావమువలన గ్రహించుకొందురు. అర్ధరాత్రియందును, ఏకాంతమైన స్థలములయందును, గురువులు, వారిపిల్లలయొక్క ఆత్మలకు అర్థముగాని పాటలను పాడుచుందురు. మన దేశములో బ్రాహ్మణులు మంత్రమును జదువునప్పుడు

మనకు ఎట్లు అర్థముగాకుండునో అట్లే వారి గురువుల భాష ప్రజలకు తెలియదు.

వారి గురువులకు రోగులను స్వస్థతపరచుటయు మరణసంస్కారములకు హాజరగుటయును, శిశువులు పుట్టినప్పుడును, ప్రజలు పచ్చబొట్లు వేయించుకొనునప్పుడును, ప్రజలయొక్క సాంప్రదాయములను, పాటలను వారిపిల్లలకు నేర్పుటకును, టాపుపద్ధతులు క్రమముగా జరుగునట్లు చూచుటయు విధియై ఉన్నది. వారువారి గురువులను యుద్ధపుదినములయందును, సఖ్యముగా ఉన్న దినములయందును, మిక్కిలి శాటకదినములయందును, ఆలోచన చెప్పువారివలె చూచుకొందురు. అన్ని సమయములయందును వారి గురువులతో ఏదైనకార్యము విషయమై సలహా చేయుదురు.

వారు నివసించుచున్నప్రదేశములలో మనము నివసింపజాలము. వారుఉపయోగించెడి భోజనపదార్థములను మనము స్వీకరింపలేము. పూర్వముమనము మన్యపుప్రజలను చూచినప్పుడు భయపడి వారియందు ఎట్టిఅభిప్రాయపడుదుమో అట్లే న్యూజీలండుదేశస్థులకు

వారిప్రముఖులపై నట్టిఅభిప్రాయముగలదు. మనుష్యమాంసము తదితరజంతువులమాంసముకంటె మిక్కిలి రుచిగాఉండునని వారు చెప్పుకొందురట; గాని మన మానిజానిజములను తెలిసికొనుట దుర్లభము. ఒకవేళ మనము 'నిజమా?' అని తలంచినయెడల అయిఉండవచ్చును. వారికి మనకువలెనే పూర్వులు వ్రాసినవ్రాతలులేవు. అందువలననే ఆదేశస్థులను అనాగరికులని అందురు.

వారుచేసెడి శృంగారచేష్టలను మనము తలచుకొనినయెడల మిక్కిలి లజ్జపడుదుము. ఆభావములును, ఆచేష్టలును, వచించుటకుకూడ వికారముగాఉండి, మిగుల అప్రతిష్టగాఉండును. నాగరికతగల మనశృంగారభావములే విపులముగవెల్లడించిన పలువురచే నధిక్షేపణమునకు లోనగుచున్నవి. అట్టిచో వారివిషయమై మనము ఆలోచింపవలసినదేగాని విశదీకరించుటకు ఎంతమాత్రమును వలనుపడదు.

ఆహా! చూచితిరా! మారిస్‌యొక్క వేల్పులను! సోదరసముదాయమునకు ఐకమత్యమెట్లుండెనో?

సృష్టిలో అందరు వేల్పులు ఉందురని మీరు నమ్ముదురా? నమ్మవలసినదే; సోదరులు అందరును కుమ్ములాడుకొనుచున్నప్పుడు అందందు పారిపోవగా మిగిలిన దేవుఁడు నరదేవుఁడు గదా? ఆ దేవుఁడు ఒకడే తనసోదరులు వానిని పరిత్యజించినందున వారిపై అగ్రహావశుఁడై భూమిపై నిలబడునఁట! వారి వేల్పులకే ఐకమత్యము లేని ఎడల ఇఁక ఆప్రజల ఐకమత్యము ఎట్లు ఉండునో ఆలోచింపుడు

చదువరులారా! వేల్పులు ఇంతమంది ఉండిరా? లోకోత్తముండును, సకలకల్యాణగుణ పరిపూర్ణుండును, సర్వవ్యాపకుఁడును, అగు నారాయణుఁడు ఒక్కడు మాత్రమే గలడు. అతఁడే సర్వత్రవ్యాపించెను. అనేకరూపములను దాల్చి, వివిధనామములతో నరుల కష్టసుఖములకు తోడుపడుచు, అమితప్రేమతో ప్రజలను గాంచుచుండెను. శ్రీమదాదినారాయణుని కృపావతారమున ఆమహానుభావుఁడు పదివేల గోపికలతో లీలలు జరుపునప్పుడు నారదమహర్షి స్త్రీవాంఛితుఁడై ఆయన వద్దకు వచ్చి, స్వామీ? ఆపద్బాంధవా? నాకొక స్త్రీతో రమింపవలెనని అభిలాష పుట్టుచున్నది. దేవర

వారు ఎరుఁగనిది ఈజగమునఁ గలదా? మహాప్రభో? నాకొక స్త్రీని అనుగ్రహింపరాదా?" అని అడిగెనఁట! అప్పుడు ఆ శ్రీకృష్ణుండు ఎంతమాత్రమును కినియక "నారదా? నీవు ఇట్టి స్వల్పవాంఛావశుఁడవని నేను ఎరుఁగనందులకు క్షమింపుము. నీకు నిక్కముగ స్త్రీయే కావలసిన నన్ను అర్థింపవలయునా? నీకోరిక తీర్చితిని. నేను లేని గోపికాస్త్రీ ఇంటికి పోయి నీ వాంఛను తీర్చుకొనుము అని చెప్పెను. నారదమహర్షి అప్పుడు సంతసించి అత్యుత్సాహముతో బయలుదేరి నిద్రాహారములు లేక గోపికల ఇంటిచుట్టును తిరుగఁజొచ్చెను. గాని, ఏ ఇంటిలో చూచినను శ్రీకృష్ణుడు తాండవమాడుచుండెను. పాపము! ఆనారదుఁడు వారి ఇండ్లచుట్టును తిరిగి తిరిగి, విసిగి విసిగి వేసారెనుగాని తుదకు ఆతని ప్రయాసమంతయును నిష్ఫలమయ్యెను. పిమ్మట శ్రీకృష్ణుని తిరిగి అతఁడు దర్శించినపుడు "నారదా? నీకోరిక దీరెనా?" అని అడిగెను. నారదుఁడు అప్పుడు చిన్నవోయిన మోముతో "స్వామీ? అపరాధమును సైరింపుము. కోరరాని కోరికను మిమ్ములను అర్థించినందులకు నన్ను క్షమింప

"వేడెద." అని ఆనారదుఁడు శ్రీకృష్ణుని పాదము పైఁబడెను. భగవంతుఁడతనిని క్షమించి "ఇఁకనైనను అట్టివాంఛలను వెల్లడిచేసుకొనకుము" అనిచెప్పి ఆతనినిసాగనంపెను. చూచితిరా! భగవంతునిఅనుగ్రహమును. అట్లనే ఒకభక్తుఁడు దినములకొలఁదిని భగవంతుని స్మరణముచేయుచు "హేదీనబంధూ? మీరు ఎక్కడనుండిరి ? మీనివాసస్థల మెయ్యది ? మీదివ్యముఖసందర్శనమును నాకు లభింపఁజేసెదరా?" అని దేవుని వేడుకొనెను. శ్రీమన్నారాయణుఁడు "ఓయీ! భక్తుఁడా! నేను నీలోనే ఉంటిని. నీహృదయమే నాకు నివాసస్థలము." అని స్వప్నములో చెప్పెను. ఆభక్తుఁడు అప్పుడు తనహృదయములో భగవంతుఁడు ఉన్నాఁడని సంతసించి ఎప్పుడును ఆతనిని మరువక సదా ఆఅవతారమూర్తిని సేవించుచుండెను. ఇకమారీజాతివారగు గురువులను గురించి కొంచెము ముచ్చటించి విరమించెదను.

వారి గురువులు ఏదైన పనిని చేయుటకు యథేచ్ఛగా వీలులేదు. వారు మనుష్యులనుగాని, వస్తువులనుగాని,సొత్తునుగాని, మరిఏదైనను తాకినఎడల అది పావనమైన దగును. వారు వేల్పులయొక్క కోరికలను పక్షులపలాయనమునను, స్వప్నములవలనను భూమిలో గుచ్చిన కర్రను పడగొట్టి అది పడిన దిక్కువలనను, ప్రజలకుఁ దెలియఁజేయుదురు.

మారీ గురువులు ఆదేశములో మిక్కిలి తెలివైన మనుష్యులు; కాఁబట్టి వారు సలహా చెప్పుటకు తగినవారై ఉండిరి. వారు శకునములను వారి ఇష్టప్రకారముగా తెలియఁజేయగలరు. వారి పురోహితులకు దుస్తులుగాని, గురుతులుగాని, వారి లౌక్యులచే నియమింపఁబడలేదు. అందరును ఏకరీతిగానే ఉందురు. పౌరోహిత్యముచే జీవించుచుండువాడు ఎవరో, లౌక్యులు ఎవరో తెలిసికొనుట దుర్లభముగా ఉండును. వారికి దేవాలయములు లేవు.

వారి వంశమున ప్రతి తెగకును (మాంత్రికులు) కనీసము ఒకమనిషియైన ఉండును. వారితెగలో ప్రయోగము రానివారు ఎవరును లేరు. వంశమునకు ఆదిపురుషులు వారి కొడుకులకు జీవములను పిలచుటకు

కొన్నిమంత్రమును మరణశాసనమువలె ఉపదేశించిరి.

ఒక మనిషికి సరిగా చిల్లంగిపెట్టుటకు సమర్థునిగాఁ జేయుటకు వాఁడు ప్రయోగమును చేయ నుద్దేశించుకొనిన వాని రోమసముదాయమును ముఖ్యముగా సంపాదింపవలయును. అదియునుఁగాక, వానినఖము వేళ్ళలో కొంతభాగమును గాని ప్రాతచాఁపయొక్క ముక్కను గాని, కొంచెము వానినోటిలో ఊరెడు ఉమ్మినీరును గాని, సంపాదింపవలెను. భూమిపై ఒక గోయిని త్రవ్వి ఆగోతిలో పైఁ జెప్పిన ఏవస్తువునైనఁ గాని పెట్టి, మంత్రమును, ప్రార్థనలను, పెద్దగొంతుకతో పాడుదురు. ఆదేశములో చిల్లంగిపెట్టువారు పై వస్తువులను ఈతీరుగా ఆపిశాచము రోమసముదాయము, చొంగగాని, చాఁపగాని యజమానునిపైఁ బడవేయుదురు. మృతిఁబొందిన వారిజీవములు, మిక్కిలిదిగులు పడును; ఏలననఁగా భూమిపై వారి స్వల్పనివాసము చేవారు మానవకోటితో స్నేహమును గడింపలేదు. అందుచే ఆప్రాణులు దిగులుపడును. ఆదేశమందలి మనుష్యులు టాపును ఉల్లంఘించినను, భూమికొరకు

గాని, స్త్రీలకొరకుగాని మీఁదపడినను, అన్యాయమైన సంభాషణములు చేసినగాని శపింపఁబడుదురు. మంత్రగాండ్రుప్రముఖులనుగాని మనుష్యులను వాని శపించుచుండిన వారిని యుద్ధమునకు తీసికొనిపోవుదురు.

న్యూజీలండు దేశములో క్రీస్తుమతము.

రివరెన్ శామ్యూల్ మార్స్డన్ (Rev Samuel Marsden) న్యూజీలందు దేశములో క్రీస్తుమతసంబంధమైన క్రైస్తువుల దేవాలయములనుస్థాపించెను. అతఁడు క్రీ॥శ॥1764 సంవత్సరమున ఇంగ్లండు (England) దేశములో జన్మించెను. ఆతనిని క్రైస్తవప్రధానిగా నియమించినపిదప ఆస్ట్రేలియా (Australia) లో న్యూసౌత్ వేల్సు. (New south wales) నందు మతగురువుగా ఏర్పరచిరి. అప్పుడు కొన్నిసంవత్సరములు గడచినపిదప జనసంఖ్య అంతటికిని అధమమైన కొన్ని లక్షణములంకురించెను. అందఃలో ముఖ్యముగా నేరము

లు విశేషమైనవి. మార్స్డన్ క్రీ॥ శ॥ 1794 సంవత్సరమున ఆస్ట్రేలియాతీరములకుదిగెను. పిమ్మట సిడ్నీ (Sydney) దేశమునకు పదునైదుమైళ్లదూరమునఉన్న పారామటా (Paramatta) గ్రామమునందు కాపురము ఏర్పరుచుకొనెను.

కొన్నిసంవత్సరములవరకును మార్స్డన్ అచటి జనులను బాగుచేయుటకు పాటుపడుచు మిక్కిలిరసమైనపోరాటములను గలిగిఉండెను. ఆస్ట్రేలియాదేశమునకు అప్పుడప్పుడువచ్చిన మారిస్‌పైనికూడా తీవ్రమైనశ్రద్ధను కలుగజేసికొనెను. అతఁడు సాధారణముగా వారిని తనగృహమునకుతీసికొనిపోయి, వారివసతికొరకు అతనితోఁటలో గుడిసెలనునిర్మించి, వారికిఅనుగుణ్యముగా అన్నిసదుపాయములను జేయుచుండెను. ఒక్కొక్కప్పుడు ఒకేపర్యాయము ముప్పదిమించినప్రజలు అచ్చటకు వచ్చుచుండెడివారు. ఒకానొకసమయమునందు అక్కడ ఒకమారీపిల్లవాఁడు మరణించెను. అబిడ్డడు ఒకప్రముఖునియొక్క అన్నకుమారుఁడఁట! ఆపిల్లవాని పినతండ్రి పరలోకములో వానిజీవమువద్ద

హాజరగుటకు ఒకబానిసను చంపుటకు సిద్ధముగఉండెను. అప్పుడు మార్స్డన్ ఇంటివద్దలేకపోవుటచే అతఁడు వచ్చువరకును ఆకృత్యమును నిలిపివేయుటకు మిక్కిలికష్టముతో అతని యనుచరులు బోధపరచుచుండఁగా ఇంతలో మార్స్డన్ వచ్చెను. అతఁడువచ్చినపిదప ఆపిల్లవానిపినతండ్రిఆకృత్యమును మార్స్డన్ ఇష్టప్రకారము సలుపుటకు ఆతనికివిడచిపెట్టెను. ఎవ్వరిని చంపుటయు జరుగలేదు. క్రీ॥శ॥ 1806 సంవత్సరంలో ఆతిథ్యము చేసిన ప్రముఖులలో ఒకని పేరు టిపాహి (Tepahi) అనిఅందురు. ఆతఁడు గొప్పతెలివిగల ప్రముఖుఁడు. అతఁడు ఆస్ట్రేలియాదేశములో చూచిన నాగరికతను బాగుగా తెలిసికొనుటకు వానిస్వదేశప్రజలకు బోధించుటకు వారిలో ఒకరిని బంపుమని దొరను ప్రార్థించెను.

మార్స్డన్ పదునాలుగుసంవత్సరములు పాటుపడినపిమ్మట క్రీ॥శ॥ 1808 సంవత్సరమున ఇంగ్లండుదేశమునకుపోయెను. అప్పుడు అతఁడు క్రైస్తవులగుడియొక్క మతప్రచారకసంఘముతో, మారిన్‌కు నాగ

రికతకలుగజేయుటకు ముగ్గురు యూరోపియనులను పంపవలెనని మనఃపూర్తిగా వాదించి "ఏసుక్రీస్తుచరిత్రమును ప్రవేశపెట్టుటకు మార్గమునుకలుగజేయగలమని నా ఉద్దేశముకాదుగాని, క్రీస్తుమతస్థులుకానివారిని చమత్కారమువలనమాత్రము సాధింపవచ్చును. ఆచమత్కారములు మతమునుకలసిఉండవలెను. క్రైస్తవులుకానివారియొక్క ధ్యానమును మరలింపవచ్చును వారియొక్క అలవాటులను చమత్కారము వలను మాత్రమే ముందుగాచక్కబెట్టవలెను. వారు జ్ఞానులవరకును నీతిబోధకమైనట్టి అలవాటులను బోధించి ఏసుక్రీస్తుచరిత్ర వారికిబోధించుటతగుమాత్రముగాచేయగలము. క్రీస్తుమతస్థులు కానివారిలో ఏసుక్రీస్తుచరిత్రమును చమత్కారములసహాయములేకుండా ఉపదేశించుటకువలన ఎప్పుడును జయమొందనేరదు." అని అతఁడుచెప్పెను.

న్యూజీలండుదేశమునకు మొట్టమొదట ఇద్దరు మతప్రచారకులను పంపుటకుఏర్పరచిరి. వారు మతప్రచారకులనఁబడరుగాని ప్రత్యేకముగా తర్ఫీదు చే

యుటకు ఏర్పరుపఁబడిన వారని పిలువఁ బడుదురు. వారలే క్రైస్తవులు. వారిలో ఒకనిపేరు విలియమ్ హిల్ (William Hall) అనిఅందురు. రెండవవాని పేరు జోన్‌కింగు (John king) విలియమ్‌హాల్ అను వాఁడు (Carkenter) వంటవాఁడు. వారి ఉపదేశము మిక్కిలినూత్నమై విశేషగుణములను కలిగిఉండును. వారుఇద్దరును టామస్‌కేనీడాల్ (Thomas kendall) అను బోధకునివద్దను ప్రవేశించిరి. వారికి సంవత్సరమునకు స్వంతఖర్చులకు ఇరువదిపౌనులు కావలసిఉండెను. ఆ ఇరువదిపౌనులలోనే విత్తనములను, పశువులు మొదలైనవియును, పనిముట్లను జాగ్రత్తపెట్టుకొని పిమ్మట వారంతటవారే వ్యవసాయముచేసికొనుచు పొట్టపోషించుకొనుచుండిరి.

వారు ఇద్దరును క్రీ॥శ॥ 1809 సంవత్సరమున మార్స్డెన్‌తో బయలుదేరి ఆస్ట్రేలియాదేశమునకు చేరుకొనిరి. వారు సముద్రయానముచేయునప్పుడు ఓడలో రుఅటరా (Ruatara) అను నామాంతరముగల ఒక మూరిఉండెను. అతఁడు టిపాహిఅను ఒకప్రముఖుని

సోదరుని కుమారుఁడు. ఆతనుగూడ ఒక ప్రముఖుఁడే. ఆతనిని తీసికొనిపోవునపుడు సముద్రయానముపై వారు క్రూరముగా చికిత్సలు చేసి, ఇంగ్లండు దేశములో ప్రవేశించగనే వానికి ఆహారము లేకుండగ వదిలివేసిరి. మార్స్డన్ వానిని మిక్కిలి దయగా జూచుచుండెను. వారు అందరును బయలుదేరి పారామటా (Paramatta) చేరినపిమ్మట మార్స్డన్ తనస్వంతగృహమునకు దీసికొనిపోయి సామాన్యమగు కూరగాయలను, గోధుమలను పైరు చేయుటఎట్లో వానికి నేర్పెను.

కొంతకాలము మార్స్డన్ రుఅటరాను తనవద్ద ఉంచుకొనిన పిదప వానికి కావలసినన్ని గోధుమవిత్తనమును ఇచ్చి వాని స్వదేశమగు న్యూజీలండు దేశమునకు బంపివేసెను. రుఅటరా న్యూజీలండు దేశమునకు పోగానే తన దేశస్థులు అందరును వానిని మిక్కిలి దయగా ఆదరించిరి. అతఁడు ఇంగ్లండు దేశమునందును ఆస్ట్రేలియా దేశమునందును, ఏమి చూచెదనో వాని స్వదేశస్థులతో చెప్పునపుడు మిక్కిలి సంతోషముతో వారు అందరును ఆతని నోటివెంబడి వెడలు పలుకులను

శ్రద్ధగా ఆలకించిరి; గాని శీఘ్రకాలములోనే ఆతని కథలు అన్నియును అత్యాశ్చర్యకరమైనవని వారు తలంచిరి. ఇంగ్లండు దేశములో మనుష్యులను మోసికొనిపోవుటకు పందులవలె కావలసినన్ని గుర్రములు ఉన్నవని రుఅటరా వర్ణించి వారితో చెప్పునపుడు వారు అందరును శ్రవణేంద్రియములతో శ్రద్ధగా ఆలకించుచు ఆలకించుచు ఆతను చెప్పినదానిని నమ్ముటకు ఆ దేశస్థులు అంత తెలివితక్కువవారా అని అనుకొనుచు, వారు అందరును కలసి ఆతనిని దూషింపఁదొడఁగిరి. వారిలో కొందరు పందులపై స్వారీచేయుటకు ప్రయత్నించి రాయని వెక్కిరించిరిగాని తమకు తెలిసఫలితము రుఅటరాయొక్క తెలివిలేమిని నిరూపించెనని వారు తలంచిరి.

రుఅటరా ఆ దేశమునుండి తీసికొనివచ్చినగోధుములలో కొన్ని భూమిపై విత్తనములు చల్లుటకు ఆరుగురు ప్రముఖులను సమ్మతింపఁజేసెను. ఆతఁడు పట్టుదలతో ఆప్రముఖులను సమ్మతింపఁజేసిన పిదప, భూమిని విత్తనములను చల్లుటకు వీలుగా ఉండునట్లు

చేసి, అతఁడు తీసికొనివచ్చిన గోధుమవిత్తనములను జల్లెను. అవి శీఘ్రకాలములోనే బాగుగా వృద్ధిబొందినవిగాని ఆరంభించునపుడు గోధుమగింజలు ఏమియును పండలేదని అనుకొని వారిలో కొందరు మొక్కలను పెరికి వాటిని తగులఁబెట్ట నారంభించిరి. వారిలో ఒకడుమాత్రము అవి పూర్ణముగా పండువరకును ఊరకుండెను. ఆతనికిని, రుఆటరాకును, సమృద్ధిగా పండినవి మిగిలినవారు అందరును కష్టపడినప్పటికిని ప్రతిఫలమును పొందలేక పోయిరి.

చదువరులారా! రుఅటరాయొక్క బుద్ధిని పరిశీలించితిరా? తొలుత అతఁడు ఇంగ్లండుదేశమునకు తీసికొనిపోఁబడి అచ్చట ఎట్టి చిక్కులను అనుభవించెనో? పాపము! ఆదేశస్థులు ఆతనిని ఒంటరిగా విడిచిపెట్టిన పిమ్మట కూటికిని గుడ్డకును గూడ కడుఇబ్బంది పడి, ఆకష్టముకు ఓర్చి తుదకు మార్స్డెన్ అనువానిని మంచిచేసికొని ఆతనిమూలముగ అభివృద్ధిఁగాంచెను. మార్స్డెన్ ఎట్టి దయాళుఁడో—ఎట్టి పరోపకారుఁడో గ్రహించుకొనినారా? ఆతను దేశీయఅలవాటుల

యందును, సంఘసంస్కారణవిషయములయందును, క్రీస్తుమతమును స్థాపించుటకును, ఉద్దేశించుకొని, కష్టమును పొందువారిని చూచి మనసున జాలి గలిగి వారిని ఏదో ఒకపనిలో ప్రవేశఁబెట్టి వారికి ఉపాధి కలుగజేయుచుండెను. దేశాభివృద్ధికిని, మతాభివృద్ధికిని, సంఘసంస్కారణమునిమిత్తమై అతఁడు ఎంతప్రయాసలుపడుచు వాటిని ఎట్లు అభివృద్ధిలోనికిఁ దీసికొని వచ్చెనో ఇంకను అవలోకింతము. పాపము! ఆప్రముఖులు కష్టపడినప్పటికైనను తుదకు వారిఫలితము లేకపోయెను. అందులకు వారికి ఓర్పులేకపోవుటయే కారణము గాని మరియొకటిగాదు; మనము ఏపనికైనను తొందరపడరాదు. కష్టపడిన పిమ్మట ఫలితము జేకురకుండునా? "కష్టీ ఫలీ" అను నీతివాక్యమును సార్థకములోనికి దీసికొనివచ్చుటకు తగినంత కష్టపడి తాలిమిని కలిగి ఉండవలెను. ఓరిమిలేనప్పుడు ఎంతకష్టపడినను ఫలితముఉండదు.

త్వరపడుఁడు! ముద్రితమగుచున్నది!! త్వరపడుఁడు!!!

గోదావరి.

(మొదటిభాగము.)

ఇదియొక నీతిబోధకమగు సాంఘికనవల. భావము లద్భుతములు. రసపూరితము. శైలి మృదుమధురము. యాతగిరి లక్ష్మీకాంతారావుగారిచే రచియింపఁబడి ముద్దులొల్కు యక్షరములతో ముద్రితమగుచున్నది. కాగితముల కవునంజేసి కొలఁదిప్రతులు మాత్రమే వెలువడును గాన వలయువారు యీక్రింది చిరునామాకు దరఖాస్తు పంపినంగాని గ్రంధము దొరకుట దుర్లభము.

నవలలు! మనోహరములు!! నాటకములు!!!

లలితకుమారి	0—10—0	శ్రీదేవి	0—10—0
గుణరత్నావళి	0—10—0	ప్రణయసరణి	1—0—0
ప్రమద్వర	0—10—0	పెద్దాపురచరిత్రము	0—10—0

వగైరా! వగైరా!! వగైరా!!!

☞ వలయువారు మేనేజరు.

ఆంధ్రసారస్వతనికేతనము

పెద్దాపురము.

మనోహరముకుం.

నీతిబోధకములు! జ్ఞానబోధకములు!!

నవలలు! నాటకములు!! చరిత్రములు!!!

పిఠాపురసంస్థాన చరిత్రము.	0—10—0
శ్రీ దేవి.	0—10—0
లలితకుమారి.	0—10—0
ప్రణయసఖి.	1—0—0
పద్మకేసరములు.	1—0—0
ప్రమద్వర.	0—8—0
భాగవతకథామంజరి.	1—0—0

నగరా!! నగ్గారా!!

సుందరంగు శుభలేఖలు, బంగారుపుష్పపత్రములు అందమైన అచ్చులో ముద్రింపబడుచున్నవి. ఇంగ్లీషు తెలుగుభాషలలో అన్నిరకముల అచ్చుపనులను చేయుచున్నాము. రేట్లు కారుచౌక! ఒక్కపని చేయించి పరీక్షింపవలెను.

మీకే తెలుగు పుస్తకము కావలసినను, ఎట్టి అచ్చుపని కావలసినను యీక్రిందిచిరునామాకు వ్రాసిన వివరములు తెలుపబడును.

ప్రొప్రయిటరు,
జగత్పతి ముద్రాలయము,
పిఠాపురము.

END OF
TITLE